# నైపుణ్య విద్యతోనే యువభారత ప్రగతి !

## (15 జూలై "ప్రపంచ యువత నైపుణ్యాల దినోత్సవం" సందర్భంగా)

ప్రపంచంలోని 8.2 బిలియన్ల జనాభాలో 15 నుంచి 24 ఏండ్ల వయస్సు కలిగిన యువత జనాభా 1.22 బిలియన్లు (దాదాపు 15.4 శాతం) ఉన్నారు. అదే విధంగా ప్రపంచవ్యాప్తంగా 15 నుంచి 64 ఏండ్ల వయస్సు కలిగిన పని చేసే లేదా వర్కింగ్ క్లాస్ జనాభా 78 శాతం అనగా 6.4 బిలియన్లు ఉన్నారు. నేడు భారత జనాభా 1.46 బిలియన్లు ఉన్నది. ఇందులో 15 నుంచి 29 ఏండ్ల యువత జనాభా 40 శాతం వరకు ఉన్నది. మన దేశంలో 15 నుంచి 64 ఏండ్ల వయస్సు కలిగిన పని చేసే లేదా వర్కింగ్ క్లాస్ జనాభా 96.1 కోట్లు (లేదా 0.961 బిలియన్లు), అనగా 68 శాతం వరకు ఉన్నది. ఇండియాలో 15 ఏండ్ల లోపు జనాభా 24 శాతం, 64 ఏండ్లు దాటిన వారి జనాభా 7 శాతం వరకు ఉన్నది. ఇతర దేశాలతో పోల్చితే భారత జనాభా సగటు వయస్సు చాలా తక్కువగా 28.8 ఏండ్లు మాత్రమే ఉన్నది. జపాన్ ప్రజల సగటు వయస్సు 49.9 ఏండ్లు ఉన్నది. అందువల్లనే ఇండియాను "యువ భారత్" అని, జపాన్‌ను "ఓల్డ్ జపాన్" అని పిలుస్తున్నాం. యువత జనాభా అధికంగా ఉండడం వల్ల రాబోయే రోజుల్లో విశ్వ దేశాల్లో భారత్ ముందుండా తన సత్తాను గట్టిగా చాటుకోనున్నది.

దేశాభివృద్ధికి నైపుణ్య యువతే పునాది:

యువత అధికంగా ఉండడంతో పాటు ఆ యువత నైపుణ్య విద్యను పొందింతే భారత భవిత ఉజ్వలంగా ఉ ఒడనుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అధిక యువ జనాభా కలిగిన యువ భారతాన్ని పలు సవాళ్లు కూడా వెంటాడుతున్నాయి. నేడు పరిశ్రమ ఆశిస్తున్న నైపుణ్యాలకు, నేటి మన యువత కలిగి ఉన్న నైపుణ్యాలకు మధ్య వ్యత్యాసం లేదా గ్యాప్ అధికంగా ఉండడంతో మన యువ శక్తి దేశాభివృద్ధికి అంతగా వినియోగపడడం లేదు. యువతలో అవసర నైపుణ్యాలు కొరవడితే నిరుద్యోగం పెరగడం, తక్కువ స్థాయి ఉద్యోగాలు చేయడం లాంటి ప్రతికూల ఫలితాలు వెక్కిరిస్తున్నాయి. తగిన నైపుణ్యాలు లేని యువతతో నిరుద్యోగ సమస్యలు పెరిగి సమ్మిళిత ఆర్థిక అభివృద్ధి, సమానత్వ భావనలు పలుచబడతాయి. పౌర సమాజ సుస్థిరాభివృద్ధికి, ఆరోగ్యకర సమాజ స్థాపనకు నైపుణ్య యువత మాత్రమే పునాది అవుతారు. బహుళ జాతి కంపెనీలు (ఎంఎన్‌సిలు) లేదా పరిశ్రమలు కోరుతున్న నైపుణ్యాలను నేటి విద్యాలయాలు బోధిస్తూ, తగు శిక్షణలు ఇవ్వాలి.

ఏఐ, డిజిటల్ నైపుణ్యాల్లో యువత సాధికారత:

2014లో ఐరాస తీసుకున్న తీర్మానం ప్రకారం ప్రతి ఏట 15 జూలై రోజున "ప్రపంచ యువత నైపుణ్యాల దినోత్సవం (వరల్డ్ యూత్ స్కిల్స్ డే)" పాటించడం కొనసాగుతున్నది. నేడు మనం 10వ ప్రపంచ యువత నైపుణ్యాల దినం జరుపుకుంటున్న వేళ 2025 ఇతివృత్తంగా "కృత్రిమ మేధ, డిజిటల్ నైపుణ్యాల్లో యువత సాధికారత" అనబడే అంశాన్ని తీసుకున్నారు. నేడు ప్రపంచం 4వ పారిశ్రామిక విప్లవం సాకారం కావడానికి "ఏఐ, సాంకేతిక, వృత్తి విద్య మరియు శిక్షణ" రంగాలు నడుం బిగిస్తే నేటి యువత రేపటి పరిశ్రమలో పనిచేయడానికి సిద్ధం అవుతారు. నేడు ఏఐ రంగం ప్రపంచాన్ని శాసిస్తున్నది. మన జీవితాలు, లెర్నింగ్, చేసే పనులను ఏఐ నిర్ణయించనున్నది. పరిశ్రమ కోరుకున్న నైపుణ్యాల్లో మాత్రమే మన యువతను సదా సిద్ధం చేయాలి.

నైపుణ్య యువతతో సమాజ శాంతి, సమ్మిళిత సుస్థిరాభివృద్ధి సుసాధ్యం అవుతాయని నేటి విద్యాలయాలు, ప్రభుత్వాలు, యువత, పౌర సమాజం, పాలసీ తయారు చేసే వారు గట్టిగా నమ్మాల్సిన అగత్యం ఏర్పడింది. ఉత్తమ వృత్తి శిక్షణ, ఏఐ నైపుణ్యాల్లో వృద్ధి, డిజిటల్ సాధికారత వంటి అంశాల్లో యువత దృష్టి పెట్టాలి. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా మన చదువులు కొనసాగాలి. ఉత్తమ శ్రేణి బోధనలు, అవసర మౌలిక వసతులు, నైపుణ్యాల వృద్ధికి తగిన నిధులను వెచ్చించడం, నాణ్యమైన విద్యా బోధనలు నేటి తక్షణ కర్తవ్యం అని మరువరాదు. నేటి యువత నాణ్యమైన నైపుణ్య విద్యను పొందితే మన యువశక్తి దేశానికి వరంగా మారుతుంది. యువతలో నైపుణ్యాలు కొరవడితే యువ శక్తి శాపంగా మారి, అశాంతికి ఆజ్యం పోస్తుంది. మన యువతను నైపుణ్య శక్తిగా మార్చుదాం, అగ్ర రాజ్యాల సరసన సగర్వంగా నిలబడదాం.

-డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# ప్రైవేట్ రంగంలోనూ కొత్త ఉపాధి అవకాశాలను సృష్టించడంపై ప్రభుత్వం దృష్టి సారించింది

న్యూఢిల్లీ,జులై 14:ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు రోజ్‌గార్ మేళాను ఉద్దేశించి ప్రసంగించారు. వివిధ ప్రభుత్వ విభాగాలు, సంస్థల్లో కొత్తగా ఉద్యోగాలు పొందిన 51,000 మందికి పైగా యువతకు వీడియో అనుసంధానం ద్వారా నియామక పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ, భారత ప్రభుత్వంలోని వివిధ విభాగాల్లో ఈ యువత కొత్త బాధ్యతలు ప్రారంభించనున్నదని తెలిపారు. వివిధ విభాగాల్లో తమ సేవలను ప్రారంభిస్తున్న యువకులను ఆయన అభినందించారు. ఉద్యోగ నిర్వహణలో ఎన్ని బాధ్యతలు ఉన్నప్పటికీ.. "పౌరులకు ప్రథమ ప్రాధాన్యం" అనే సూత్ర మార్గనిర్దేశంలో దేశానికి సేవ చేయడమే వారి సమష్టి లక్ష్యమని ప్రధానమంత్రి స్పష్టం చేశారు.

భారత్ జనాభా, ప్రజాస్వామ్య పునాదుల అనమాన బలాన్ని ప్రధానమంత్రి ప్రధానంగా ప్రస్తావించారు. ప్రపంచంలోనే అతిపెద్ద యువ జనాభా, అతిపెద్ద ప్రజాస్వామ్యం కలిగిన భారత్.. దేశీయంగానే కాకుండా ప్రపంచ వేదికపైనా భవిష్యత్తును రూపొందించగల ప్రత్యేక సామర్థ్యం ఉన్నదని ఆయన స్పష్టం చేశారు. ఈ విస్తారమైన యువశక్తి దేశానికి గొప్ప మూలధనంగా ఉందన్న ప్రధానమంత్రి.. ఈ మూలధనాన్ని దీర్ఘకాలిక శ్రేయస్సుకు ఉత్ప్రేరకంగా మార్చేందుకు ప్రభుత్వం ధృడమైన ప్రయత్నాలు కొనసాగిస్తోందన్నారు.

"రెండు రోజుల క్రితమే, నేను అయిదు దేశాల పర్యటన నుంచి తిరిగి వచ్చాను. నేను సందర్శించిన ప్రతి దేశంలోనూ భారత యువ శక్తి కళ్లకు కడుతోంది. ఈ పర్యటన సందర్భంగా సంతకం చేసిన ఒప్పందాలు దేశవిదేశాల్లో భారత యువతకు ప్రయోజనం చేకూరుస్తాయి" అని శ్రీ నరేంద్ర మోదీ తెలిపారు. రక్షణ, ఔషధాలు, డిజిటల్ టెక్నాలజీ, ఇంధనం, అరుదైన భూ సంబంధిత ఖనిజాల వంటి కీలక రంగాల్లో ఈ పర్యటన సందర్భంగా సంతకం చేసిన వివిధ ఒప్పందాలు దీర్ఘకాలిక ప్రయోజనాలను అందిస్తాయన్నారు. "ఈ కార్యక్రమాలు భారత గ్లోబల్ ఆర్థికస్థితిని బలోపేతం చేయడమే కాకుండా తయారీ, సేవల రంగాల్లో భారతీయ యువతకు అర్థవంతమైన అవకాశాలను కూడా కల్పిస్తాయి" అని శ్రీ నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

అభివృద్ధి చెందుతున్న ఉపాధి రంగాన్ని ప్రస్తావిస్తూ.. 21వ శతాబ్దంలో ఉద్యోగాల స్వభావం వేగంగా పరివర్తన చెందుతోందని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. ఆవిష్కరణలు, అంకురసంస్థలు, పరిశోధనల ప్రాముఖ్యాన్ని వివరిస్తూ.. దేశంలో ఆయా రంగాలు అద్భుత పురోగతిని సాధిస్తూ యువత పెద్ద కలలు కనేందుకు శక్తినిస్తున్నాయని పేర్కొన్నారు. ఆశయం, దార్శనికత, కొత్త వాటిని సృష్టించాలనే బలమైన కోరికతో యువత ముందుకు సాగడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. మన యువత పట్ల తనకు అపారమైన విశ్వాసం, ప్రేమ ఉన్నాయన్నారు.

భారత ప్రభుత్వం ప్రైవేట్ రంగంలో కొత్త ఉపాధి అవకాశాలను సృష్టించడంపై ప్రధానంగా దృష్టి సారిస్తోందని శ్రీ నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఇటీవలే ప్రభుత్వం ఉపాధి ఆధారిత ప్రోత్సాహక పథకాన్ని ఆమోదించింది. ఈ పథకం కింద, ప్రైవేటు రంగంలో తొలిసారిగా ఉద్యోగం పొందిన యువకులకు ప్రభుత్వం రూ. 15,000 అందిస్తుంది. "మరో విధంగా చెప్పాలంటే, ప్రభుత్వం వారి తొలి ఉద్యోగంలో మొదటి జీతానికి సహకారం అందిస్తోంది. దీని కోసం, ప్రభుత్వం సుమారు రూ. 1 లక్ష కోట్ల బడ్జెట్‌ను కేటాయించింది. ఈ పథకం దాదాపు 3.5 కోట్ల కొత్త ఉద్యోగాల సృష్టికి సహాయపడుతుందని భావిస్తున్నాం" అని శ్రీ నరేంద్ర మోదీ తెలిపారు.

దేశాభివృద్ధిని కొనసాగించడం, ఉపాధి కల్పన, ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించే దిశగా ప్రయత్నాలను వేగవంతం చేయడంలో భారత తయారీ రంగ పరివర్తన శక్తిని ప్రధానమంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇటీవలి సంవత్సరాల్లో మేక్ ఇన్ ఇండియా కార్యక్రమం గణనీయంగా బలోపేతమైందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. పీఎల్ఐ (ఉత్పత్తి ఆధారిత పథకం) పథకం ద్వారా దేశవ్యాప్తంగా 11 లక్షలకు పైగా ఉద్యోగాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. మొబైల్ ఫోన్, ఎలక్ట్రానిక్స్ రంగాల్లోనూ అపూర్వమైన విస్తరణ సాధ్యమైందని తెలిపారు. "నేడు, దేశంలో ఎలక్ట్రానిక్స్ తయారీ విలువ దాదాపు రూ. 11 లక్షల కోట్లు. ఇది 11 సంవత్సరాల కిందటి కంటే అయిదు రెట్లు ఎక్కువ. గతంలో మన దేశంలో మొబైల్ ఫోన్లను తయారు చేసే యూనిట్లు 2 నుంచి 4 వరకు మాత్రమే ఉండేవి. నేడు దేశంలో లక్షలాది యువతకు ఉపాధి కల్పిస్తున్న మొబైల్ ఫోన్ తయారీ యూనిట్ల సంఖ్య సుమారుగా మూడు వందలకు చేరింది" అని శ్రీ నరేంద్ర మోదీ తెలిపారు.

రక్షణ తయారీలో భారత్ ప్రపంచంలో అగ్రగామిగా ఎదుగుతూ రూ. 1.25 లక్షల కోట్లకు పైగా ఉత్పత్తిని సాధించిందని ప్రధానమంత్రి తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద రైలింజను తయారీ కేంద్రంగా భారత్ ఆవిర్భవించిందన్నారు. రైలింజన్లు, రైలు కోచ్‌లు, మెట్రో కోచ్‌ల ఎగుమతిలో భారత్ పురోగతిని ఆయన ప్రశంసించారు. ఆటోమొబైల్ రంగం కేవలం అయిదు సంవత్సరాల్లోనే సుమారు రూ. 4 లక్షల కోట్లకు పైగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకర్షించిందనీ, ఫలితంగా కొత్త కర్మాగారాలు, కొత్త ఉద్యోగావకాశాలు, రికార్డు స్థాయిలో వాహన అమ్మకాలు జరిగాయన్నారు.

ఇటీవలి అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) నివేదికను ఉటంకిస్తూ.. గత దశాబ్దంలో 90 కోట్లకు పైగా భారతీయ పౌరులు ప్రభుత్వ సంక్షేమ పథకాల పరిధిలోకి వచ్చారని ఆ నివేదిక స్పష్టం చేసిందన్నారు. భారత సంక్షేమ కార్యక్రమాల దీర్ఘకాలిక ప్రభావాన్ని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. ఈ పథకాలు సంక్షేమ ప్రయోజనాలకే పరిమితం కాకుండా, ముఖ్యంగా గ్రామీణ భారతంలో పెద్ద ఎత్తున ఉపాధిని సృష్టించడంలోనూ కీలక పాత్ర పోషించాయని ఆయన పేర్కొన్నారు.

ప్రధానమంత్రి ఆవాస్ యోజన వంటి ప్రధాన కార్యక్రమాలను ప్రధానమంత్రి వివరించారు. ఈ కార్యక్రమాల కింద 4 కోట్ల శాశ్వత గృహాల నిర్మాణం పూర్తవగా, మరో 3 కోట్ల గృహాలు నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. స్వచ్ఛ భారత్ కింద చేపట్టిన 12 కోట్ల మరుగుదొడ్ల నిర్మాణ పనులు... ప్లంబర్లు, నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించగా, ఉజ్వల యోజన కింద 10 కోట్లకు పైగా ఎల్‌పిజి కనెక్షన్లు బాటిలింగ్ మౌలిక సదుపాయాలు, డెలివరీ నెట్‌వర్క్‌ల విస్తరణకు దారితీశాయన్నారు. ఫలితంగా వేలాది పంపిణీ కేంద్రాలు, లక్షలాది కొత్త ఉద్యోగాలు అందుబాటులోకి వచ్చాయని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

"రూఫ్‌టాప్ సోలార్ అమర్చుకోవడం కోసం ప్రతి ఇంటికి రూ. 75,000ల కన్నా ఎక్కువ మొత్తం అందించే ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ద్వారా గృహాల విద్యుత్ బిల్లులను తగ్గించడం సాధ్యమైంది. దీంతో పాటు సాంకేతిక నిపుణులు, ఇంజనీర్లు, సోలార్ ప్యానెల్ తయారీదారులకు ఉపాధి అవకాశాలు పెరిగాయి. నమో డ్రోన్ దీదీ కార్యక్రమం గ్రామీణ మహిళలకు డ్రోన్ పైలట్‌లుగా శిక్షణనిచ్చి సాధికారత కల్పించింది" అని ప్రధానమంత్రి తెలిపారు.

3 కోట్ల మంది మహిళలను లక్‌పతి దీదీలుగా మార్చే లక్ష్యంతో దేశం ముందుకు సాగుతోందనీ, ఇప్పటికే 1.5 కోట్ల మంది మహిళలు లక్‌పతి దీదీలుగా సాధికారత సాధించారని శ్రీ నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. బ్యాంక్ సఖి, బీమా సఖి, కృషి సఖి, పశు సఖి వంటి వివిధ పథకాలు మహిళలు సుస్థిర ఉపాధిని పొందేందుకు వీలు కల్పించాయన్నారు. పీఎమ్ స్వనిధి పథకం వీధి వ్యాపారులు, హాకర్ల కోసం అధికారిక సహాయాన్ని అందించి, లక్షలాది మందిని ప్రధాన ఆర్థిక కార్యకలాపాల్లోకి తీసుకువచ్చిందని ఆయన పేర్కొన్నారు. పీఎమ్ విశ్వకర్మ పథకం ద్వారా శిక్షణ, పనిముట్లు అందుకున్న సంప్రదాయిక హస్తకళాకారులు, చేతివృత్తులవారు, సర్వీస్ ప్రొవైడర్ల పునరుజ్జీవనం సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు.

ఇలాంటి అనేక పథకాల ప్రభావంతోనే గత పదేళ్లలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. "ఉపాధి అవకాశాలు లేకుండా ఇటువంటి పరివర్తన సాధ్యం కాదు. అందుకే నేడు ప్రపంచ బ్యాంకు వంటి ప్రధాన ప్రపంచస్థాయి సంస్థలు భారత్‌ను ప్రశంసిస్తున్నాయి. భారత్ ఇప్పుడు ప్రపంచంలోని అత్యున్నత స్థాయి సమానత్వం కలిగిన అగ్ర దేశాల సరసన నిలిచింది" అని శ్రీ నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు.

ప్రస్తుత దశను అభివృద్ధి మహాయజ్ఞంగా, పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పనకు అంకితమైన జాతీయ లక్ష్యంగా ప్రధానమంత్రి అభివర్ణించారు. దేశ యువత, కొత్తగా ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరిన వారు ఈ లక్ష్యాన్ని నూతన శక్తితో, అంకితభావంతో ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

ప్రతి పౌరుడిని దైవంగా భావించాలని భోదించే "నాగరిక్ దేవో భవ" మార్గదర్శక తత్వాన్ని ప్రధానమంత్రి గుర్తుచేశారు. కొత్తగా నియమితులైన వారికి హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపిన శ్రీ నరేంద్ర మోదీ వారికి ప్రజా సేవలో ఉజ్వలమైన, అర్థవంతమైన భవిష్యత్తు లభించాలని ఆకాంక్షిస్తూ తన ప్రసంగాన్ని ముగించారు.

ఉపాధి కల్పనకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలనే ప్రధానమంత్రి నిబద్ధతకు అనుగుణంగా.. దేశవ్యాప్తంగా 47 ప్రదేశాల్లో 16వ రోజ్‌గార్ మేళా నిర్వహించారు. యువత సాధికారత కోసం, దేశ నిర్మాణంలో పాల్గొనడానికి వారికి అర్థవంతమైన అవకాశాలను కల్పించడం కోసం రోజ్‌గార్ మేళా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. దేశవ్యాప్తంగా రోజ్‌గార్ మేళాల ద్వారా ఇప్పటివరకు 10 లక్షలకు పైగా నియామక పత్రాలు అందించారు.

దేశవ్యాప్తంగా ఎంపికైన కొత్త ఉద్యోగులు.... రైల్వే మంత్రిత్వ శాఖ, హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ, తపాలా శాఖ, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, ఆర్థిక సేవల విభాగం, కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖలతో పాటు ఇతర విభాగాలు, మంత్రిత్వ శాఖల్లో చేరనున్నారు.

# నేటి నుంచి రెండు రోజులు ఢిల్లీలో చంద్రబాబు

### -కేంద్ర మంత్రులతో చంద్రబాబు భేటీ
### -మాజీ ప్రధాని పీవీ సంస్మరణ సభలో పాల్గొననున్న సీఎం

అమరావతి, జులై 14: ఏపీ సీఎం చంద్రబాబు రేపటి నుంచి రెండు రోజులు ఢిల్లీలో పర్యటించనున్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా పలువురు కేంద్ర మంత్రులతో మంగళ, బుధవారాల్లో ఆయన భేటీ కానున్నారు. రాష్ట్ర ప్రాజెక్టులు, నిధులపై కేంద్ర మంత్రులతో సీఎం చర్చించనున్నారు. మాజీ ప్రధాని పీవీ సంస్మరణ సభ, సీఐఐ బిజినెస్ మీట్‌లో చంద్రబాబు పాల్గొననున్నారు.

కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, మంత్రులు అశ్విని వైష్ణవ్, సీఆర్ పాటిల్, మన్సుఖ్ మాండవీయ, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ తదితరులతో ఢిల్లీ పర్యటనలో భేటీ కానున్నారు. రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులు, వాటికి అవసరమైన నిధులు, పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు సహా వేర్వేరు అంశాలపై సీఎం కేంద్ర మంత్రులతో చర్చించనున్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన పనుల గురించి కూడా ఆయా మంత్రిత్వ శాఖతో సీఎం చర్చలు చేయనున్నారు.

ఢిల్లీ షెడ్యూల్ ఇదే ..

ముఖ్యమంత్రి మంగళవారం ఉదయం అమరావతి నుంచి ఢిల్లీ వెళ్లనున్నారు. అదే రోజు మధ్యాహ్నం కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ కానున్నారు. కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్, ఢిల్లీ మెట్రో రైల్ ఎండీలతోనూ చంద్రబాబు సమావేశం అవ్వనున్నారు. రేపు సాయంత్రం 4.30కు ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం లైబ్రరీలో జరుగనున్న మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సంస్మరణ కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రసంగించనున్నారు.

కేంద్ర కార్మిక ఉపాధి కల్పనా మంత్రి మన్సుఖ్ మాండవీయతో బుధవారం సమావేశం కానున్నారు. నార్త్ బ్లాక్లో కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్, ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్‌తో కూడా అదే రోజు ముఖ్యమంత్రి ప్రత్యేకంగా భేటీ కానున్నారు. ఎల్లుండి సాయంత్రం భారత పరిశ్రమల సమాఖ్య నిర్వహించే బిజినెస్ కాన్ఫరెన్స్‌కు ముఖ్యమంత్రి హాజరుకానున్నారు. సీఎం చంద్రబాబు 17వ తేదీ ఉదయం 9.30కు ఢిల్లీ నుంచి అమరావతి రానున్నారు.

# రైల్వే స్టేషన్‌లో అగ్నిప్రమాదం.. రెండు రైళ్లలో మంటలు

తిరుపతి, జులై 14: తిరుపతి రైల్వే స్టేషన్ అగ్నిప్రమాదం జరిగింది. స్టేషన్ లూప్ లైన్ లో ఉన్న రాయలసీమ, షిరిడీ ఎక్స్ ప్రెస్ రైళ్లలో మంటలు చెలరేగాయి. రెండు రైళ్లలోని బోగీల్లో మంటలు చెలరేగడంతో ప్రయాణికులు భయంతో పరుగులు తీశారు. అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేస్తున్నారు. బోగీలు పూర్తిగా కాలి దగ్ధమైనట్లు తెలుస్తోంది. ప్రమాదం ఎలా జరిగింది.. ఎవరికైనా గాయాలయ్యాయా.. అన్న వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు వెల్లడించారు.

# అన్నమయ్య జిల్లాలో మామిడి లారీ బోల్తా..

### -8 మంది దుర్మరణం..

అమరావతి, జులై 14: అన్నమయ్య జిల్లా ఓబులవారి పల్లె సమీపంలోని రెడ్డిపల్లి చెరువు కట్టపై ఘోర ప్రమాదం జరిగింది. మామిడి లారీ బోల్తా పడటంతో 9 మంది దుర్మరణం చెందారు. మరో 9 మంది గాయపడ్డారు.

ఆదివారం రాత్రి రాజంపేట నుంచి రైల్వే కోడూరు మామిడి మార్కెట్ కు మామిడికాయలతో కూడిన లారీ బయలుదేరింది. ఆ సమయంలో లారీ పైన 18 మంది కూలీలు ఉన్నారు. చెరువు కట్ట వద్దకు చేరుకోగానే లారీ అకస్మాత్తుగా బోల్తా పడింది.

ప్రమాద స్థలానికి పెద్ద సంఖ్యలో గ్రామస్తులు చేరుకుని పోలీసులకు సమాచారం అందించారు. రాజంపేట, రైల్వే కోడూరు పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకున్నారు.

అప్పటికే లారీ కింద చిక్కుకున్న 9 మంది గాయపడిన వారిని బయటకు తీసి రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పోలీసులు లారీ కింద నుంచి రెండు మృతదేహాలను బయటకు తీశారు. లారీ కింద చిక్కుకున్న మిగిలిన కార్మికులను బయటకు తీయడానికి క్రేన్లను తరలించారు.

# ఫుడ్‌పాయిజన్.. 35 మంది విద్యార్థినులకు అస్వస్థత



నల్లగొండ, జులై 14: దేవరకొండ మండలం ముదిగొండ గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ తో విద్యార్థినులు అస్వస్థతకు గురైన ఘటన తీవ్ర సంచలనం సృష్టించింది. బాలికల ఆశ్రమ పాఠశాలలో సుమారు 310 మంది విద్యార్థులున్నారు. ఆదివారం రాత్రి విద్యార్థినులకు అల్పాహారంగా పెసర గుగ్గిళ్లను పెట్టారు. కొద్దిసేపటి తరువాత బగారా, చికెన్ తో భోజనం పెట్టారు. రాత్రి భోజనం తిన్న తర్వాత పాఠశాలలోని కొంతమంది బాలికలు కడుపునొప్పితో బాధపడుతూ విరేచనాలయ్యాయి.

సోమవారం ఉదయం అల్పాహారంగా పులిహోర వడ్డించారు. ఇది తిన్న అనంతరం 35మంది విద్యార్థినులు తీవ్రమైన కడుపునొప్పి, విరేచనాలతో బాధపడుతుండడంతో ఆందోళన చెందిన టీచర్లు పాఠశాల ఏఎన్ఎం సాయంతో ముదిగొండ గ్రామంలోని ఆర్ఎంపీ డాక్టర్ వద్దకు చికిత్స నిమిత్తం పంపించారు. ఆయన సూచన మేరకు ఆస్పత్రికి తరలించారు.

ఆస్పత్రిలో చేరిన బాలికలు

దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రిలో 13 మంది, తూర్పుపల్లి పీహెచ్‌సీ 22మందికి చేర్పించారు. ఈ రెండు ఆస్పత్రిలో వైద్య సేవలు పొందిన బాలికల ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు చెప్పడంతో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. ఫుడ్ పాయిజన్ వల్లే విద్యార్థినులు అస్వస్థతకు గురైనట్లు వైద్యులు చెప్పారు. సమాచారం అందుకున్న ఆర్డీఓ రమణారెడ్డి హుటాహుటిన ఆస్పత్రికి చేరుకుని బాలికలను పరామర్శించారు. అలాగే ముదిగొండ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించి వివరాలు తెలుసుకున్నారు.

గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ సంఘటన జరిగినా డీటీడబ్ల్యూఓ ఇంతవరకు రాలేదని విద్యార్థిని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఉదయం సంఘటన జరిగినా మధ్యాహ్నం ఒంటి గంట వరకూ డీటీడబ్ల్యూఓ రాలేదని తెలిపారు.

# యునెస్కో వారసత్వ జాబితాలో భారత మరాఠా సైనిక స్థావరాలకు చోటు కల్పించడంపై ప్రధానమంత్రి ప్రశంస

న్యూఢిల్లీ, జులై 14:ప్రతిష్ఠాత్మక యునెస్కో ప్రపంచ వారసత్వ సంపద జాబితాలో భారత 44వ వారసత్వ ప్రదేశంగా 'మరాఠా సైనిక స్థావరాల'కు స్థానం లభించడం దేశానికి గర్వకారణంగా అభివర్ణిస్తూ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఎనలేని సంతోషం వెలిబుచ్చారు.

ఈ వారసత్వ శాసన ప్రకటనలో 12 దుర్గాలకు గౌరవం లభించగా, వీటిలో 11 మహారాష్ట్రలోనూ, 1 తమిళనాడులోనూ ఉన్నాయి.

ఈ సందర్భంగా దేశంలో మరాఠా సామ్రాజ్య ప్రాధాన్యాన్ని ప్రముఖంగా ప్రస్తావిస్తూ- "ఉజ్వల మరాఠా సామ్రాజ్యం గురించి మనం మాట్లాడేటపుడు ఆనాటి సుపరిపాలన, సైనిక శక్తి, సాంస్కృతిక ప్రతిష్ఠ, సామాజిక సంక్షేమ ప్రాధాన్యాలను కూడా గుర్తు చేసుకుంటాం. ఎలాంటి అన్యాయాన్నీ సహించని ఔన్నత్యంగల పాలకులు మనకెంతో స్ఫూర్తినిస్తారు" అని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు.

మరాఠా సామ్రాజ్యం గొప్పదనాన్ని తెలుసుకోవాలంటే ఈ కోటలను తప్పక సందర్శించాలని ఆయన ప్రజలకు సూచించారు.

రాయ్‌గఢ్ కోటను 2014లో సందర్శించిన సందర్భంగా అక్కడ ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి తాను నివాళి అర్పించిన ఫొటో ప్రస్తావన సహా మరికొన్ని జ్ఞాపకాలను కూడా ఆయన ప్రజలతో పంచుకున్నారు. ఈ నేపథ్యంలో యునెస్కో గుర్తింపుపై సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో వచ్చిన పోస్టుపై స్పందిస్తూ-

"ఈ గుర్తింపుపై భారతీయులందరూ ఉప్పొంగిపోతున్నారు. మహారాష్ట్రలోని 11, తమిళనాడులోని ఒక దుర్గం ఈ జాబితాలో ఉన్నాయి. ఉజ్వల మరాఠా సామ్రాజ్యం గురించి మాట్లాడేటపుడు ఆనాటి సుపరిపాలన, సైనిక శక్తి, సాంస్కృతిక ప్రతిష్ఠ, సామాజిక సంక్షేమ ప్రాధాన్యాలను కూడా మనం గుర్తు చేసుకుంటాం. ఎలాంటి అన్యాయాన్నీ సహించని ఔన్నత్యంగల పాలకులు మనకెంతో స్ఫూర్తినిస్తారు. ప్రతి ఒక్కరూ ఈ కోటలను సందర్శించి మరాఠా సామ్రాజ్యం ఘన చరిత్ర గురించి తెలుసుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిస్తున్నాను.

ఈ నేపథ్యంలో నేను 2014లో రాయ్‌గఢ్ కోట సందర్శన చిత్రాలను మీతో పంచుకుంటున్నాను. అక్కడ ఛత్రపతి శివాజీ మహారాజ్‌కు నమస్కరించే అవకాశం నాకు దక్కింది. అందువల్ల ఆ ఘట్టం సదా నా మదిలో మెదలుతూనే ఉంటుంది" అని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో కాలువల్లో నీళ్లకు బదులు రైతుల కన్నీళ్లు - కెటిఆర్

### -కాళేశ్వరం నీళ్లను ఎత్తిపోయకపోవడంతోనే దుస్థితి
### -కాలం కాటు కాదిది.. కాంగ్రెస్ ప్రభుత్వం వేస్తున్న వేటు
### -ఏడాదిలోనే రైతన్నలు ముంచేసిన ప్రజా ప్రభుత్వం
### -వేదికగా రేవంత్ సర్కార్ పై కెటిఆర్ ఫైర్



హైదరాబాద్, జులై 14:కాళేశ్వరం నీళ్లను ఎత్తిపోయకుండా చేసిన సర్కార్ నిర్లక్ష్యం వల్ల కాలువల్లో నీళ్లకు బదులు రైతుల కన్నీళ్లు పారుతున్నాయని మండిపడ్డారు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ . ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో వ్యవసాయాన్ని దండగ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో వచ్చిన నీళ్లు.. కాంగ్రెస్ పాలనలో ఎందుకు రావడం లేదని రైతులే ప్రశ్నిస్తున్నారన్నారు. రైతులకు కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని కేటీఆర్ ట్వీట్ చేశారు.

'కాలం కాటేయడం లేదు.. కాంగ్రెస్ ప్రభుత్వం కాటేస్తున్నది. కరువు కాటేయడం లేదు.. కాలువల్లో నీళ్లు వారించకుండా కాంగ్రెస్ కాటేస్తున్నది. కాళేశ్వరం నీళ్లను ఎత్తిపోయకుండా కక్షగట్టిన సర్కార్ నిర్లక్ష్యం మూలంగా కాలువల్లో నీళ్లకు బదులు రైతుల కన్నీళ్లు పారుతున్నాయి. అద్దాలమేడలో ఊరేగుతున్న అబద్దాల కాంగ్రెస్ మూలంగా అంధకారంలో తెలంగాణ రైతన్న ఆందోళన చెందుతున్నాడు. దశాబ్దాల పాలనలో దండగ చేసిన వ్యవసాయాన్ని దశాబ్ద బీఆర్ఎస్ పాలనలో పండగ చేస్తే .. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో తిరిగి దండగ చేశారు. కానీ పండగల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఊరేగుతున్నది. బీఆర్ఎస్ పాలనలో వచ్చిన కాళేశ్వరం నీళ్లు.. కాంగ్రెస్ పాలనలో ఎందుకు రావడం లేదని రైతన్నలు ప్రశ్నిస్తున్నారు.దాదాపు ఆరువందల మీటర్ల ఎత్తున ఎగిసిన కాళేశ్వరం నీళ్లు సుమారు 450 కిలోమీటర్ల దూరం ప్రయాణించి సూర్యాపేట జిల్లాలోని పెన్‌పహాడ్ మండలంలో రావిచెరువు వరకు చేరి రైతుల పొలాలను తడిపిన నీళ్లు నేడెందుకు పారడం లేదని రైతన్నలు ప్రశ్నిస్తున్నారు. శ్రీరాంసాగర్ కింద 2001లో పూర్తయిన కాకతీయ వరద కాలువ 22 ఏళ్ల తర్వాత కాళేశ్వరం ఎత్తిపోతల మూలంగా 153 కిలోమీటర్లు ప్రయాణించి చివరి ఆయకట్టుకు చేరాయి. కానీ నేడు మేడిగడ్డ మరమ్మతులు చేయకుండా, కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి నీళ్లు ఎత్తిపోసి సాగునీరు ఇచ్చే అవకాశం ఉన్నా, కాంగ్రెస్ సర్కార్ ఉద్దేశపూర్వక నిర్లక్ష్యంతో అటువైపు కన్నెత్తి చూడడం లేదు. వ్యవసాయంపై కక్షగట్టిన కాంగ్రెస్ సర్కార్ రైతన్నలకు శిక్ష వేస్తున్నది. కాంగ్రెస్ కుట్రలను ఛేదిస్తాం. తెలంగాణ రైతన్నలను కాపాడుకునేందుకు నిరంతరం పోరాడతాం' అంటూ కేటీఆర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# అధికారులకు మంత్రి నారా లోకేష్ స్వీట్ ఛాలెంజ్



అమరావతి, జులై 14:ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా ముందుకెళ్తోంది. ఈ క్రమంలో విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ వంద రోజుల్లో గుంతలు లేని రోడ్లు ఉన్న నియోజకవర్గంగా మంగళగిరి ని తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. స్వచ్ఛతలో మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ ను నెం.1గా తీర్చిదిద్దేలా సుమారు రూ.4.40 కోట్ల విలువైన ఐదు అధునాతన వాహనాలను మంత్రి నారా లోకేష్ లాంఛనంగా ప్రారంభించారు.

చెత్తను తరలించేందుకు రెండు రిఫ్యూజ్ కాంపాక్టర్ మెషిన్ వాహనాలు, రెండు స్వీపింగ్ మెషిన్ వాహనాలతో పాటు బీటీ రహదారులు గుంతలు పూడ్చే అధునాతన పాత్ హోల్ రోడ్ రిపేర్ వాహనాన్ని ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్ జెండా ఊపి ప్రారంభించారు. ట్రాక్టర్లు, ఆటోల ద్వారా సేకరించిన వ్యర్థాలను ఈ కాంపాక్టర్ వాహనాల ద్వారా డంపింగ్ యార్డుకు తరలించనున్నారు.

ఎంటీఎంసీ పరిధిలో బీటీ రోడ్లపై ఎప్పటికప్పుడు గుంతలు పూడ్చేందుకు రూ.1.48 కోట్ల విలువైన పాత్ హోల్ రిపేర్ వాహనంతో పాటు సుమారు రూ.1.2 కోట్ల విలువైన రెండు స్వీపింగ్ మెషిన్ వాహనాలు అందుబాటులోకి వచ్చాయి. స్వచ్ఛ మంగళగిరి సాధనకు ఈ అధునాతన వాహనాలు దోహదపడనున్నాయి.

ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. మంగళగిరిని గుంతలు లేని రోడ్లు ఉన్న నియోజక వర్గంగా తీర్చిదిద్దేందుకు వంద రోజుల ఛాలెంజ్‌ను అధికారులు స్వీకరించాలన్నారు. వంద రోజుల తర్వాత రోడ్లపై ఏమైనా గుంతలు ఉంటే వాట్సాప్ లేదా స్వచ్ఛాంధ్ర యాప్ ద్వారా ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించేలా కసరత్తు చేయాలని ఆదేశించారు. మంత్రి లోకేష్ ఛాలెంజ్ ను తాము స్వీకరిస్తున్నామని, స్వచ్ఛతలో మంగళగిరిని నెం.1 తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా అధికారులు చెప్పారు.

# ఎరువుల నాణ్యత నిర్ధారణ ప్రచారం ప్రారంభంపై రాష్ట్రాలకు సూచనలు

న్యూఢిల్లీ,జులై 14:నకిలీ, నాసిరకం ఎరువుల సమస్యపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులకు లేఖ రాశారు. దేశవ్యాప్తంగా నకిలీ ఎరువుల అమ్మకాలు, రాయితీ ఎరువుల బ్లాక్ మార్కెటింగ్, బలవంతపు ట్యాగింగ్ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టడం లక్ష్యంగా ఈ లేఖ రాశారు.

భారత ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం వెన్నెముక వంటిదని పేర్కొన్న కేంద్ర మంత్రి.. రైతులకు సుస్థిర ఆదాయం అందించడం కోసం వారికి సరైన సమయంలో, సరసమైన ధరలకు ప్రామాణిక నాణ్యత గల నాణ్యమైన ఎరువులు అందించడం చాలా అవసరమని లేఖలో స్పష్టం చేశారు.

నిత్యావసర వస్తువుల చట్టం-1955 కింద.. ఎరువుల (నియంత్రణ) ఉత్తర్వు-1985 ప్రకారం నకిలీ, నాసిరకం ఎరువుల అమ్మకం నిషేధించినట్లు కేంద్ర మంత్రి తెలిపారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రాష్ట్రాలకు పలు ఆదేశాలను జారీ చేశారు:

1. అవసరానికి అనుగుణంగా అన్ని ప్రాంతాల్లో ఎరువులు సరిపడా అందుబాటులో ఉండేలా చూసుకోవడం రాష్ట్రాల బాధ్యత. దీని కోసం బ్లాక్ మార్కెటింగ్, అధిక ధరకు విక్రయం, రాయితీ ఎరువుల మళ్లింపు వంటి కార్యకలాపాలపై రాష్ట్రాలు గట్టి నిఘా ఉంచాలి. అలాంటి కార్యకలాపాలపై సత్వరం చర్యలు తీసుకోవాలి.

2. ఎరువుల ఉత్పత్తి, అమ్మకాలను నిరంతరం పర్యవేక్షించాలి. నమూనా సేకరణ, పరీక్షల నిర్వహణ ద్వారా నకిలీ, నాసిరకం ఉత్పత్తులపై కఠినమైన నియంత్రణను నిర్వహించాలి.

3. సంప్రదాయిక ఎరువులతో పాటు నానో-ఎరువులు, బయో-స్టిమ్యులెంట్ ఉత్పత్తుల బలవంతపు ట్యాగింగ్ వెంటనే ఆపాలి.

4. దోషులపై లైసెన్స్ రద్దు, ఎఫ్ఐఆర్ నమోదు వంటి చట్టపమైన కఠిన చర్యలు తీసుకోవాలి. దోషులకు తగిన శిక్ష పడేందుకు వీలుగా విచారణ సమర్థంగా జరిగేలా చూడాలి.

5. రైతులు/రైతు సంఘాలు ఈ పర్యవేక్షణలో పాలుపంచుకునేలా అభిప్రాయ, సమాచార వ్యవస్థలను రూపొందించాలి. నిజమైన, నకిలీ ఉత్పత్తులను గుర్తించగలిగేలా రైతులకు అగాహన కల్పించేందుకు ప్రత్యేక కృషి జరగాలని రాష్ట్రాలను ఆదేశించారు.

నకిలీ, నాసిరకం వ్యవసాయ ముడి సరకుల సమస్యను మూలాల నుంచి తొలగించేందుకు పైన పేర్కొన్న ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్రవ్యాప్త ప్రచారాన్ని ప్రారంభించాలని కేంద్ర మంత్రి అన్ని రాష్ట్రాలనూ కోరారు. రైతుల ప్రయోజనం కోసం రాష్ట్ర స్థాయిలో ఈ పనిని నిరంతరం పర్యవేక్షించడం ద్వారా ప్రభావవంతమైన, సుస్థిరమైన పరిష్కారం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు.

# రాజ్యసభకు రాష్ట్రపతి నామినేట్ చేసిన ప్రముఖులను అభినందించిన ప్రధానమంత్రి

న్యూఢిల్లీ,జులై 14:భారత రాష్ట్రపతి ద్వారా రాజ్యసభకు నామినేట్ అయిన నలుగురు ప్రముఖులకు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

ప్రధానమంత్రి 'ఎక్స్' వేదికగా చేసిన వరుస పోస్టులలో.. ప్రతి నామినీ కృషిని ప్రధానంగా ప్రస్తావించారు.

న్యాయవాద వృత్తి పట్ల అంకితభావం.. రాజ్యాంగ విలువల పట్ల అచంచలమైన నిబద్ధతకు శ్రీ ఉజ్వల్ నికమ్ నిదర్శనమని ప్రధానమంత్రి ప్రశంసించారు. ముఖ్యమైన కేసుల్లో న్యాయాన్ని గెలిపించడంలో కీలక పాత్ర పోషించిన శ్రీ నికమ్ విజయవంతమైన న్యాయవాదిగా గుర్తింపు పొందారన్నారు. సాధారణ పౌరుల గౌరవాన్ని నిలబెట్టడానికి ఆయన నిరంతరం కృషి చేశారని ప్రధానమంత్రి పేర్కొన్నారు. రాజ్యసభకు నికమ్ నామినేషన్‌ను స్వాగతించిన శ్రీ నరేంద్ర మోదీ.. పార్లమెంటరీ పాత్రలోనూ ఆయన విజయం సాధించాలని ఆకాంక్షించారు.

"న్యాయ రంగం పట్ల, మన రాజ్యాంగం పట్ల శ్రీ ఉజ్వల్ నికమ్ అంకితభావం ఆదర్శప్రాయం. ఆయన విజయవంతమైన న్యాయవాది మాత్రమే కాదు.. ముఖ్యమైన కేసుల్లో న్యాయం సాధించడంలోనూ ముందంజలో ఉన్నారు. తన న్యాయవాద వృత్తి జీవితంలో భాగంగా రాజ్యాంగ విలువల బలోపేతం కోసం, సాధారణ పౌరుల గౌరవాన్ని నిలబెట్టడం కోసం ఆయన నిరంతర కృషి చేశారు. భారత రాష్ట్రపతి ఆయనను రాజ్యసభకు నామినేట్ చేయడం ఆనందంగా ఉంది. ఆయన పార్లమెంటరీ ఇన్నింగ్స్‌కు నా శుభాకాంక్షలు."

శ్రీ సి. సదానందన్ మాస్టర్ గురించి ప్రధానమంత్రి మాట్లాడుతూ, అన్యాయాన్ని ఎదిరించే ధైర్యం, ప్రతిఘటన శక్తికి ప్రతీకగా ఆయన జీవితాన్ని అభివర్ణించారు. హింస, బెదిరింపులను ఎదుర్కొన్నప్పటికీ.. శ్రీ సదానందన్ మాస్టర్ దేశాభివృద్ధికే కట్టుబడి ఉన్నారని తెలిపారు. ఉపాధ్యాయుడిగా, సామాజిక కార్యకర్తగా ఆయన చేసిన కృషిని ప్రధానమంత్రి ప్రశంసించారు యువత సాధికారత పట్ల ఆయనకు గల మక్కువను ప్రశంసించారు. గౌరవనీయ రాష్ట్రపతి ద్వారా రాజ్యసభకు నామినేట్ అయిన ఆయనకు అభినందనలు తెలిపారు. రాజ్యసభ ఎంపీగా కొత్త బాధ్యతలు చేపట్టనున్న సదానందన్ మాస్టర్‌కు ప్రధానమంత్రి శుభాకాంక్షలు తెలిపారు.

"అన్యాయానికి తలొగ్గని ధైర్యం.. ప్రతిఘటన శక్తికి శ్రీ సి. సదానందన్ మాస్టర్ జీవితం ప్రతిరూపం. హింస, బెదిరింపులూ దేశాభివృద్ధి పట్ల ఆయన స్ఫూర్తిని నిరోధించలేకపోయాయి. ఉపాధ్యాయుడిగా, సామాజిక కార్యకర్తగా ఆయన కృషి ప్రశంసనీయం. యువత సాధికారత పట్ల ఆయనకు అత్యంత మక్కువ ఉంది. గౌరవనీయ రాష్ట్రపతి ద్వారా రాజ్యసభకు నామినేట్ అయినందుకు ఆయనకు అభినందనలు. ఎంపీగా నూతన బాధ్యతలు చేపట్టనున్న సందర్భంలో ఆయనకు శుభాకాంక్షలు."

శ్రీ హర్ష్ వర్ధన్ శ్రింగ్లా నామినేషన్ గురించి ప్రధానమంత్రి మాట్లాడుతూ.. ఒక దౌత్యవేత్తగా, మేధావిగా, వ్యూహాత్మక ఆలోచనాపరులుగా ఆయన ఎంతో ప్రత్యేకమైనవారని పేర్కొన్నారు. భారత విదేశాంగ విధానం.. భారత జీ20 సారథ్యం విషయంలో శ్రీ శ్రింగ్లా కృషి ప్రశంసనీయమన్నారు. రాజ్యసభకు ఆయన నామినేట్ కావడం చాలా సంతోషం కలిగించిందన్న ప్రధానమంత్రి.. ఆయన అనుభవాలు పార్లమెంటరీ చర్చలను సుసంపన్నం చేస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

"శ్రీ హర్ష్ వర్ధన్ శ్రింగ్లా దౌత్యవేత్తగా, మేధావిగా, వ్యూహాత్మక ఆలోచనాపరులుగా రాణించారు. సంవత్సరాలుగా ఆయన భారతదేశ విదేశాంగ విధానానికి కీలక సహకారం అందించారు. జీ20కి భారత్ సారథ్యం విషయంలోనూ ఆయన అందించిన సహకారం ప్రశంసనీయం. భారత రాష్ట్రపతి ఆయనను రాజ్యసభకు నామినేట్ చేయడం ఆనందంగా ఉంది. ఆయన ప్రత్యేక దృక్పథాలు పార్లమెంటరీ కార్యకలాపాలను మరింత మెరుగుపరుస్తాయి.

డాక్టర్ మీనాక్షి జైన్ నామినేషన్ గురించి ప్రధానమంత్రి వ్యాఖ్యానిస్తూ.. ఇది చాలా సంతోషకరమైన విషయమన్నారు. పండితురాలు, పరిశోధకురాలు, చరిత్రకారిణిగా ఆమె విశిష్ట కృషిని ఆయన ప్రశంసించారు. విద్య, సాహిత్యం, చరిత్ర, రాజకీయ శాస్త్రాలలో ఆమె కృషి అభినందనీయమన్నారు. రాజ్యసభలో ఆమె పదవీకాలం కోసం ప్రధానమంత్రి శుభాకాంక్షలు తెలిపారు.

"డాక్టర్ మీనాక్షి జైన్ గారు గౌరవనీయ రాష్ట్రపతి ద్వారా రాజ్యసభకు నామినేట్ కావడం చాలా ఆనందంగా ఉంది. ఆమె ఒక పండితురాలు, పరిశోధకురాలు, చరిత్రకారిణిగా తన ప్రత్యేకతను చాటుకున్నారు. విద్య, సాహిత్యం, చరిత్ర, రాజకీయ శాస్త్ర రంగాల్లో ఆమె కృషి అభినందనీయం. ఆమె పార్లమెంటరీ పదవీకాలానికి శుభాకాంక్షలు.

# బీజేపీతోనే స్వర్ణయుగం సాధ్యం - కమలం స్టేట్ చీఫ్ రామచంద్రరావు



హైదరాబాద్, జులై 14: బీజేపీ ప్రభుత్వం మాత్రమే తెలంగాణలో స్వర్ణయుగం తెస్తుందని, తెలంగాణలో బీజేపీ అధికారంలోకి తీసుకువచ్చేందుకు కార్యకర్తలు విజయ సంకల్పం తీసుకోవాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు పిలుపునిచ్చారు. ఉమ్మడి నల్గొండ జిల్లా చౌటుప్పల్ కు వచ్చిన ఆయనకు పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికాయి. అనంతరం నిర్వహించిన సన్మాన సభలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని విమర్శించారు. రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, విద్యార్థులు రీయింబర్స్‌మెంట్ విడుదల కాక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ను ఎందుకు ఎన్నుకున్నామని ప్రజలు బాధపడుతున్నారని చెప్పారు.

డబుల్ ఇంజిన్ సర్కార్‌తో అభివృద్ధి సాధ్యం

డబుల్ ఇంజిన్ సర్కార్‌తో తెలంగాణ అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని రామచందర్ అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిమయమైందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను ఇబ్బందులు పెడుతోందన్నారు. తెలంగాణ ప్రజలు ఈ రెండు పార్టీలకు ప్రత్యామ్నాయంగా బీజేపీ వైపు చూస్తున్నారన్నారు.

# గోవా గవర్నర్‌గా గజపతిరాజు ..అభినందించిన పవన్ కల్యాణ్

అమరావతి, జులై 14: తెలుగదేశం పార్టీ సీనియర్ నాయకుడు , కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు గోవా రాష్ట్ర గవర్నర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆయనకు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన అశోక్ గజపతిరాజు, గవర్నర్‌గా రాజ్యాంగ బాధ్యతలను నిష్ఠగా నిర్వహిస్తూ పదవికి వన్నె తెస్తారని పవన్ కల్యాణ్ ఆశాభావం వ్యక్తం చేశారు. "టీడీపీ సీనియర్ నాయకుడు పూసపాటి అశోక్ గజపతి రాజు గారు గోవా గవర్నర్‌గా ఎంపిక కావడం సంతోషకరం. ఆయన తమ అనుభవంతో రాజ్యాంగ పరిరక్షణ బాధ్యతలను నిర్వహించి, పదవికి కీర్తి తెస్తారని ఆశిస్తున్నాను" అని పవన్ కల్యాణ్ సోషల్ మీడియాలో పేర్కొన్నారు.

# పెండింగ్‌లో ఉన్నా ఎక్స్‌గ్రేషియాలు. మరియు తాడి కార్పొరేషన్ చెక్కులు తక్షణమే విడుదల చేయాలి

-ఏజెన్సీ గీత కార్మికులపై ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ తక్షణమే అమలు చేయాలని

– నిరాహార దీక్ష

–కలెక్టర్ గారికి వినతిపత్రం అందచేత

-కల్లు గీత కార్మిక సంఘం జిల్లా నేతలు పులి నర్సయ్య గౌడ్. గుండెబోయిన రవిగౌడ్ బుర్ర శ్రీనివాస్ గౌడ్



ములుగు, జులై 14: కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న ఎక్స్‌గ్రేషియాలు మరియు తాడి కార్పొరేషన్ చెక్కులు తక్షణమే మంజూరు చేయాలని 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి తక్షణమే వృత్తి పింఛన్ మంజూరు చేయాలని ఏజెన్సీలో రద్దు చేసిన సొసైటీలపై ముఖ్యమంత్రిగారు ఇచ్చిన హామీను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరాహార దీక్ష చేయడం జరిగింది . ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు పులి నరసయ్య గౌడ్ జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండె రవి గౌడ్ మాట్లాడుతూ గత సంవత్సరం జూలై నెల 14న లస్కర్ గూడ లో ముఖ్యమంత్రి గారు సేఫ్టీ మొకులు పంపిణీ సందర్భంగా పెండింగ్ ఎక్స్‌గ్రేషియాలు 13 కోట్ల రూపాయలు ఇవ్వాలని ముఖ్యమంత్రి గారికి కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వగా అరోజె పెండింగ్లో ఉన్న 13 కోట్లు విడుదల చేస్తామని చెప్పడం జరిగింది . ఈరోజుకు సంవత్సరం గడిచిన ఇప్పటివరకు ఒక రూపాయి కూడా బాధిత కుటుంబాలకు ఇవ్వ లేదు గీత కార్మికులకు ఇవ్వాల్సిన జాప్యాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు కలెక్టర్ కార్యాలయం ముందు నిరాహార దీక్ష చేయడం జరిగింది అందులో భాగంగానే ములుగులోబుర్ర జనార్దన్ గౌడ్ అధ్యక్ష తన జరిగింది. ఈ సందర్భంగా సంఘం నాయకులు నరసయ్య గౌడ్ రవి గౌడ్ శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతూ 50 సంవత్సరాల నుండి ప్రతి గీత కార్మికుకు గుర్తించిన ఐదువేలు ఇవ్వాలని ఏరులై పారుతున్న గుడుంబా బెల్ట్ షాపును పూర్తిగా నిషేధించాలని డిమాండ్ చేశారు ప్రతి గీత కాంగ్రెస్ ఏజెన్సీ గీత కార్మికులకు కూడా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రభుత్వం ఇప్పటికైనా ఇప్పటికైనా కల్లు గీత కార్మికుల సమస్యలపై ముఖ్యమంత్రి గారు గౌడ సంఘాల నాయకులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలని లేకుంటే పోరాటాలు తప్పవని వారు అన్నారు. నిరాహార దీక్ష అనంతరం కలెక్టర్ గారికి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలోకల్లు గీత కార్మిక సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చెవుగాని స్వప్న గౌడ్. జిల్లా కమిటీ సభ్యులు రంగు సత్యనారాయణ గౌడ్. చిక్క అశోక్ గౌడ్. తాళ్లపల్లి నరేందర్ గడ్డం మొగిలి గౌడ్.నవీన్ గౌడ్ చిక్క అశోక్ గౌడ్ గడ్డం శ్రీధర్ గౌడ్ మడ్డి నరసయ్య గౌడ్ వత్సవాయి సారయ్య గౌడ్ ఆరెల్లి రవిగౌడ్ కైరి మొగిలి గౌడ్.ఉయ్యాలామధుకర్ గౌడ్. సురేందర్ గౌడ్. బుర్ర జనార్దన్ గౌడ్. బొమ్మగాని రమేష్ గౌడ్. బండపల్లి సాంబయ్య గౌడ్ తో పాటు 50 మంది కల్లు గీత కార్మికులు పాల్గొన్నారు.

# ప్రజాసేవలో ముందుంటా...!

- నిరుపేద కుటుంబాలకు గౌసుద్దీన్ ఆర్థిక సహాయం...
- కారేపల్లి గ్రామానికి ఆపద్బాంధవుడు షేక్ గౌసుద్దీన్...?
- ప్రజలకు సేవ చేయడం అంటే ఎంతో ఇష్టం...!



ఖమ్మం, జులై 14 (నేటినిజం ప్రతినిధి) : కారేపల్లి భరత్ నగర్ కాలనీకి చెందిన మైప బాలరాజు కుటుంబానికి ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ 50కేజీల బియ్యంతో పాటు 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఆపద అనే పదం చెవిలో పడేలోపే నేను ఉన్నానని తనవంతు సహాయం చేయడానికి ముందు ఉండే మనిషి షేక్ గౌసుద్దీన్.. ఏవరైనా ఆపదలో ఉన్నారని తెలిస్తే క్షణం ఆలోచన చేయకుండా తన సొంత ఖర్చులతో తనవంతుగా ఆర్థిక సహాయం అందించడానికి వెనుకాడని వ్యక్తి గౌసుద్దీన్.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండల కేంద్రం కారేపల్లి లో భరత్ నగర్ కాలనీకి చెందిన మైప బాలరాజు ఇటీవల మృతి చెందాడు. ఆయన మృతి తీరనిలోటని, చాలా బాధాకమని వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని గౌసుద్దీన్ హామీనిస్తూ... ఎవరైనా ఆపదలో ఉన్నారని తెలిస్తే వారి ఇండ్ల ముందుండే వ్యక్తి నేనేనని అన్నారు, గ్రామాలలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని గౌసుద్దీన్ అన్నారు. పేదవారి కుటుంబాలకు తన వంతు ఆర్థిక సాయం అందించడానికి నేను ఎల్లప్పుడు ముందుంటానని ఆయన పేర్కొన్నారు. కారేపల్లి గ్రామంలో వివిధ కారణాలతో మృతి చెందిన పలు కుటుంబాలను పరామర్శించి, మనోధైర్యానిస్తూ కొంత ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో డొంకెన రవీందర్ గౌడ్, తెలంగాణ ఉద్యమ నాయకులు సోమందల నాగరాజు, మైప పీరయ్య, పొకిల యజేందర్, ఎండి. కలియుల్లా ఖాన్, అబ్దుల్ వాహ్, షేక్ అజార్, ఫిరోజ్, ముస్తఫా, మైప వెంకటేశ్వర్లు, తదితరులున్నారు.

# ప్రయాణికుల భద్రత కోసం రైలు కోచ్‌లలో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయనున్న రైల్వే శాఖ

న్యూఢిల్లీ,జులై 14:ప్రయోగాత్మకంగా ప్రయాణికుల కోచ్‌లలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు సానుకూల ఫలితాలను ఇచ్చిన క్రమంలో, రైల్వే శాఖ అన్ని రైలు కోచ్‌లలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ చర్య ప్రయాణికుల భద్రతను గణనీయంగా మెరుగుపరుస్తుంది. దొంగలు, నేరపూరిత ముఠాలు అమాయక ప్రయాణికులపై దాడులకు తెగిస్తున్నారు. ఈ కెమెరాలతో అటువంటి ఘటనలు గణనీయంగా తగ్గుతాయి. ప్రయాణికుల గోప్యత పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూనే తలుపుల దగ్గర, సాధారణంగా ఎక్కువ కదలికలు ఉండే ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేస్తారు.

రైలింజనులు, కోచ్‌లలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు పురోగతిని కేంద్ర రైల్వే మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్, సహాయ మంత్రి శ్రీ రవ్‌నీత్ సింగ్ బిట్టూ సమీక్షించారు. ఈనెల 12న నిర్వహించిన ఈ సమావేశంలో రైల్వే బోర్డు సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

360 డిగ్రీల సమగ్ర కవరేజ్

నార్తర్న్ రైల్వే పరిధిలోని రైలింజనులు, కోచ్‌లలో ట్రయల్స్ విజయవంతమైనట్లు రైల్వే అధికారులు తెలిపారు. తాజాగా మొత్తం 74,000 కోచ్‌లు, 15,000 రైలింజనులలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు కోసం కేంద్ర రైల్వే మంత్రి అనుమతి ఇచ్చారు. ప్రతి రైల్వే కోచ్‌లో 4 డోమ్ రకం సీసీటీవీ కెమెరాలు ఉంటాయి. వీటిలో ప్రతి ప్రవేశ మార్గంలో 2 కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు. ప్రతి రైలింజనులో 6 కెమెరాలు ఉంటాయి. ఇందులో రైలింజను ముందర, వెనక, రెండు ప్రక్కలా ఒక్కో కెమెరా ఏర్పాటు చేస్తారు. రైలింజను ప్రతి క్యాబ్ (ముందు, వెనక) 1 డోమ్ సీసీటీవీ కెమెరా, 2 డెస్క్ మౌంటెడ్ మైక్రోఫోన్‌లను అమర్చనున్నారు.

ఈ సీసీటీవీ కెమెరాలు అత్యాధునిక ప్రత్యేకతలను కలిగి ఉంటాయనీ, ఎస్‌క్యూటీసీ ధ్రువీకరణ పొందినవిగా అధికారులు తెలిపారు. అత్యుత్తమ శ్రేణి పరికరాలను అమర్చుతున్నట్లు కేంద్ర రైల్వే మంత్రి స్పష్టం చేశారు. 100 కిలోమీటర్లకు పైగా వేగం, తక్కువ వెలుతురు వంటి పరిస్థితుల్లోనూ.. నడుస్తున్న రైళ్లలో అధిక నాణ్యత గల ఫుటేజ్ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఆయన రైల్వే అధికారులను కోరారు. ఇండియాఏఐ మిషన్ సహకారంతో సీసీటీవీ కెమెరాల ద్వారా సంగ్రహించిన డేటాపై కృత్రిమ మేధస్సును వినియోగించే మార్గాలను అన్వేషించాలని కేంద్ర రైల్వే మంత్రి అధికారులకు సూచించారు.

కోచ్‌లలో సాధారణంగా కదలికలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో కెమెరాలను అమర్చడం ద్వారా ప్రయాణికుల భద్రత, రక్షణను మెరుగుపరచవచ్చు. గోప్యతను కాపాడుతూనే, ఈ కెమెరాలు దుండగులను గుర్తించడంలో సహాయపడతాయి. భారతీయ రైల్వేల ఈ ఆధునికీకరణ ప్రయత్నాలు సురక్షితమైన, భద్రమైన, ప్రయాణికుల హితమైన ప్రయాణ అనుభవం పట్ల రైల్వే శాఖ నిబద్ధతకు నిదర్శనం.

# అమ్మల గన్న అమ్మకు సారె సమర్పించిన సిపి రాజశేఖర్ బాబు దంపతులు



అమరావతి, జులై 14: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ శాఖ తరపున విజయవాడ కమిషనరేట్ పోలీసులు 2017 నుండి కనకదుర్గమ్మ వారికి పవిత్ర సారె సమర్పించడం ఆనవాయవస్తుంది. కనకదుర్గమ్మ ను తమ ఇంటి ఆడపడుచు గా భావిస్తూ ఎన్నో ఏళ్లగా అనాదిగా వస్తున్న సాంప్రదాయాన్ని పాటిస్తూ అమ్మవారికి సారె సమర్పిస్తూ వస్తున్నారు.

ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు నగర పోలీస్ శాఖ తరపున అమ్మవారికి ఆసాడసారే సమర్పించుటకు ఆదివారం సాయంత్రం గొప్ప ఊరేగింపుగా డప్పు, వేషధారణల నడుమ రావడంతో వీరికి ఆలయ కార్యనిర్వహణాధికారి వి కే శీనా నాయక్ ఘాట్ రోడ్డు మీదుగా వచ్చిన ఊరేగింపునకు ఎదురెల్లి ఘన స్వాగతం పలికి ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు.

ప్రత్యేక పూజలు అనంతరం సిపి రాజశేఖర్ బాబు దంపతులు కనకదుర్గమ్మ వారికి పవిత్ర ఆషాడసారెను సమర్పించారు. పోలీస్ శాఖ లో పని చేస్తున్న అధికారుల సిబ్బంది కుటుంబ సమేతంగా సిపి రాజశేఖర్ బాబు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి అమ్మవారి సారే కార్యక్రమంలో పాల్గొన్నారు. అమ్మలు గన్న అమ్మ ముగురమ్మల మూలపుటమ్మ ఆ కనకదుర్గమ్మ కరుణాకటాక్షాల కోసం వేలాదిగా ఇంద్రకీలాద్రికి భక్తజన సంద్రోహం తరలివస్తున్నారు. తెలుగింటి ఆడప డుచు కనకదుర్గమ్మకు పవిత్ర ఆషాడ సారే సమర్పించేందుకు ఊరు, ప్రాంతం, రాష్ట్రం ఇలా ఎల్లలు దాటి తరలివస్తున్నారు. విజయవా డలోని ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వరి వార్ల దేవస్థానంలో కొలువైన జగన్మాతకు ఆషాడసారె సమర్పించేందుకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున భక్తులు రావడంతో అధికారిక లెక్కల ప్రకారం ఆదివారం ఒక్కరోజే కనకదుర్గమ్మ వారిని సుమారు 75 వేలకు పైగా భక్తులు దర్శించుకున్నారు. వారాంతపు సెలవులు నేపథ్యం లో ఇటు ఉత్తరాంధ్రతో పాటు, తెలం గాణ నుండి పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారికి సారీ సమర్పించేందుకు వేల సంఖ్యలో తరలిరావడంతో ఆలయంలోని క్యూ లైన్ లన్నీ కిక్కిరిస్తాయి. భక్తుల రద్దీ దృష్ట్యా అధికారులు ముందస్తు ఏర్పాట్లలో భాగంగా అన్ని క్యూలైన్లో టికెట్లను, విఐపి బ్రేక్ దర్శనాలను రద్దుచేసి, సామాన్య భక్తులందరికీ శీఘ్ర దర్శనం కల్పించేలా విస్తృత ఏర్పాట్లు చేశారు. ముందస్తు అంచనా నేపథ్యంలో అమ్మవారి దర్శనానికి సమయం పడుతున్న నేపథ్యంలో భక్తులకు విరివిగా బిస్కెట్ ప్యాకెట్లతో పాటు, మంచినీటి బాటిల్ అన్న సైతం మొట్టమొదటిసారిగా క్యూలైన్లో ఉచితంగా అందజేశారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న పరిస్థితుల్లో భక్తులకు ఉపశమనం కలిగించే రీతిలో ప్రత్యేక టెంట్ల ఏర్పాటు, భక్తులు నడుస్తున్న ప్రాంతాలలో చల్లటి నీటిని కార్పెట్లను తడుపుతూ ఉపసమయాన్ని కలిగించే ఏర్పాట్లు చేశారు. పరమ పవిత్రం ఆషాడ సారే ఇంటి ఇలవేల్పుగా, ఆడపడుచు గా భావించే కనకదుర్గమ్మకు ప్రతి ఆట ఆషాడమాసంలో పసుపు కుంకుమ గాజులు చీర తో పాటు పలు రకాల పండ్లు, స్వీట్స్ ను సారె రూపంలో అమ్మవారికి భక్తులు సమర్పిస్తుంటారు. ఎంతో విశిష్టత కలిగిన ఈ పవిత్ర సారెను ప్రతి ఒక్క మహిళ అమ్మవారికి సమర్పించేందుకు ఇంద్రకీలాద్రికి తరలివస్తుంటారు.

జూన్ 26వ తేదీ నుండి ప్రారంభమైన ఆషాడసారె మహోత్సవంలో భాగంగా ఈ పద్దెని మిది రోజులలో సుమారు నాలుగున్నర లక్షలకు పైగా భక్తుల అమ్మవారిని దర్శించుకుంటే, ఇందులో 98% మంది మహిళా భక్తులే ఉన్నట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. వీరిలో ఎక్కువమంది బృందాలుగా ఏర్పాటు చేసుకుని ఆలయానికి వచ్చి అమ్మవారి దర్శనానంతరం మహా మండపం ఆరవ అంతస్తులో ఏర్పా టుచేసిన ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక పూజలు అనంతరం సారే సమర్పిస్తుం టారు. మరి ముఖ్యంగా ఉత్తరాంధ్రతో పాటు తెలంగాణ ప్రాంతం నుండి కూడా అత్యధిక సంఖ్యలో ఈ ఏడాది భక్తులు రావడం విశేషం.. ప్రత్యేక ఏర్పాట్లు జగన్మాతకు పవిత్ర ఆషాడ సారె సమర్పించేందుకు వేల సంఖ్యలో తరలివస్తున్న భక్తులకు అవసరమైన అన్ని మౌలిక సదుపా యాలు కల్పించడంతోపాటు, దేవస్థాన అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు.

అన్ని క్యూ లైన్ నుండి ఉచిత దర్శనాన్ని ఏర్పాటు చేయడం, అమ్మవారి శీఘ్ర దర్శనం అనంతరం మహామండపంలో ప్రత్యేక పూజల కోసం ఏర్పాట్లు చేసిన అనంతరం పవిత్ర సారె సమర్పణకు విస్తృత ఏర్పాట్లు చేశారు. సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, ముందస్తుగా ప్రత్యేక క్యూ లైన్లు, విఐపి దర్శనాలను రద్దు చేయడంతో పాటు బంగారు వాకిలి ద్వారా అమ్మవారి దర్శనం భాగ్యాన్ని కల్పిస్తున్నారు. అలాగే క్యూలైన్లో ఎదురుచూస్తున్న భక్తుల కోసం ప్రత్యేకంగా ఈ ఏడాది బిస్కెట్ ప్యాకెట్లతోపాటు, వాటర్ బాటిల్లను కూడా ఉచితంగా అందజే శారు. భక్తుల రద్దీ దృశ్య ఇంద్రకీలాద్రితో పాటు కనకదుర్గ నగర్ లోని అన్ని ప్రాంతాలలో ఆలయ అధికారు లు సిబ్బంది అనునిత్యం పర్యవేక్షిస్తూ, రద్దీకి అనుగుణంగా చర్యలు తీసుకు ంటూ భక్తులకు ఎటువంటి ఇబ్బందుల ు లేకుండా విధులు నిర్వహిస్తున్నారు. క్షణక్షణం అన్ని ప్రాంతాలలోని పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నా కార్యనిర్వాహణాధికారి వీకే శినా నాయక్ ఎప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలు, సూచనలు జారీ చేస్తూ అప్రమత్తం చేస్తున్నారు. అమ్మవారి దర్శనానికి వచ్చే ప్రతి భక్తుడికి ఉచిత ప్రసాదంతో పాటు, అన్నప్రసాద ఏర్పాట్లు కూడా చేస్తున్నారు.

# సినీ నటుడు కోట శ్రీనివాసరావు కళాకారుల సంతాపం



రాజన్న సిరిసిల్ల, జులై 14:(నేటినిజం ప్రతినిధి): తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం ప్రధాన కార్యాలయంలో ప్రముఖ సినీ నటుడు కోట శ్రీనివాసరావు మృతి పట్ల కళాకారులు సంతాప కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ ప్రముఖ సినీ నటుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత కోట శ్రీనివాసరావు మరణము చిత్ర పరిశ్రమకు కళాకారులకు తీరనిలోటు అన్నారు. విలక్షణమైన పాత్రల్లో నటించి ఎంతోమంది ప్రేక్షకులను మెప్పించారని గుర్తు చేశారు. సుమారు నాలుగు దశాబ్దాల పాటు నాటక రంగాలకు ఆయన చేసిన కళాసేవ ఆయన పోషించిన పాత్రలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ బొడ్డు రాములు, జిల్లా ఉద్యమకారుల కళాకారుల అధ్యక్షులు బొజ్జ కనకయ్య, వారాల దేవయ్య, కళాకారుల విభాగం న్యాయ సలహాదా నేరెళ్ల తిరుమల గౌడ్, జిల్లా కళాకారుల ఉపాధ్యక్షులు బుర్రి శంకరయ్య, కనపర్తి హనుమాన్, ఆడెపు చందు, గుమ్మడి రాజేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి మానువాడ లక్ష్మీనారాయణ, చిలుముల రమేష్, ప్రెస్ మీడియా కార్యదర్శి మామిండ్ల సత్తయ్య, అన్నారపు హరీష్, బోయినపల్లి మండల కళాకారులు అధ్యక్షులు మొగిలోజి లక్ష్మిరాజం, సావనపల్లి లక్ష్మీరాజం తదితర కళాకారులు పాల్గొన్నారు.

# సింగపూర్ పర్యటనకు చంద్రబాబు.. పెట్టుబడులే ప్రధాన లక్ష్యం !

అమరావతి, జులై 14:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింగపూర్‌లో పర్యటించనున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే ప్రధాన లక్ష్యంతో ఆయన ఈ నెల 26న సింగపూర్ పర్యటనకు వెళ్లనున్నారు

చంద్రబాబు వెంట మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్, పొన్నాడ నారాయణతో పాటు పలువురు ఉన్నతాధికారులు కూడా ఉన్నారు. ఈ బృందం 30వ తేదీ వరకు సింగపూంలో పర్యటించి అనేక సమావేశాలు నిర్వహించనుంది. సింగపూర్‌లో ప్రభుత్వ ప్రతినిధులు, ప్రముఖ వ్యాపార సంస్థల ప్రతినిధులతో చంద్రబాబు బృందం భేటీ కానుంది. రాష్ట్రంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్, పునరుత్పాదక ఇంధనం, మౌలిక సదుపాయాలు వంటి కీలక రంగాల్లో పెట్టుబడుల అవకాశాలను వివరించి, రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రోత్సాహక పథకాలను వివరించనున్నారు.

# పోరు కన్నా ఊరు మిన్న మన..ఊరికి తిరిగి రండి

## -ములుగు జిల్లా ఎస్పీ సమక్షంలో 05 మంది నిషేధిత అఖఎ మావోయిస్టులు లొంగుబాటు



ములుగు, జులై 14: ములుగు జిల్లా పోలీసులు మరియు సిపిఆర్ఎఫ్ బెటాలియన్ అధికారులు ఆదివాసీ ప్రజల అభివృద్ధి మరియు సంక్షేమం కోసం సంయుక్తంగా చేపట్టిన "పోరు కన్నా ఊరు మిన్న- మన ఊరికి తిరిగి రండి" అనే అవగాహన కార్యక్రమం ఫలితంగా, అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు పోలీసు శాఖ కల్పిస్తున్న పునరావాస సదుపాయాల గురించి తెలుసుకొని, నక్సలిజాన్ని విడిచిపెట్టి ప్రశాంతమైన జీవితం గడపాలనే ఉద్దేశ్యంతో నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన వివిధ హోదాలలో పనిచేస్తున్న ఐదుగురు సభ్యులు (ఇందులో ఇద్దరు మహిళలు) ముగ్గురు పురుషులు ఈ రోజు ములుగు జిల్లా ఎస్పీడాక్టర్ శబరిష్. సమక్షంలో లొంగిపోయారు.

వీరిలో ఒకరు ఏసిఎం హోదాలో, నలుగురు పార్టీ సభ్యులుగా ఉన్నారు.

ఈ సంవత్సరం జనవరి 2025 నుండి ఇప్పటివరకు, ములుగు జిల్లాలో మొత్తం 73 మంది మావోయిస్టు పార్టీకి సభ్యులు లొంగిపోయారు.

06 DVCMS - 03, ACMs-10, PMs-22. మిలీషియా సభ్యులు - 29. RPC ,సభ్యులు - 01. DAKMs / KAMSs - 02, CNM సభ్యులు - 06 మంది ఉన్నారు.

వీరందరికీ పునరావాస పథకానికి అనుగుణంగా తగిన సదుపాయాలు ప్రభుత్వం ద్వారా అందించబడుతున్నాయి.

మావోయిస్టు పార్టీ రోజు రోజుకూ క్షీణిస్తున్న పరిస్థితిని చూస్తూ, క్రింది స్థాయి క్యాడర్లు పై స్థాయి నాయకత్వాన్ని వ్యతిరేకిస్తూ, రహస్య ఉద్యమ జీవితాన్ని వదిలి తాము కూడా కుటుంబాల వెంట శాంతియుత జీవితాన్ని గడపాలని భావిస్తున్నారు.

ఇదే కారణంగా ఇప్పటివరకు ములుగు జిల్లాలోనే 73 మంది సాయుధ మావోయిస్టు పార్టీకి చెందిన సభ్యులు జనజీవన స్రవంతిలో కలిశారు.

అడవుల్లో ఉన్న ఆదివాస్ గ్రామాల ప్రజలు మావోయిస్టులకు సహకరించడం మానేయడంతో,ఆహార పదార్థాలు కూడా అందక, క్యాడర్ల ఆరోగ్యం క్షీణించిందని తెలుస్తోంది.

ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి నడవడానికి కూడా శక్తి లేనంతగా శారీరక పరిస్థితి దిగజారినట్టు తెలుస్తుంది.

వీరిలో 90% పైగా క్యాడర్లు నిరుపేద ఆదివాసీలు.తమ కుటుంబాల అభివృద్ధి కోసం మావోయిస్టు పార్టీని వీడి, ప్రజాస్వామ్య ప్రభుత్వాల మార్గంలో అభివృద్ధికి భాగస్వాములవుతున్నారు.

ఇది నిజంగా శుభపరిణామం.

మావోయిస్టు పార్టీలో ఇంకా ఉన్న సభ్యులకు విజ్ఞప్తి- మీరు కూడా "పోరు కన్నా ఊరు మిన్న - మన ఊరికి తిరిగి రండి" అనే నినాదాన్ని నమ్మి జనజీవన స్రవంతిలో కలవండి. ఇప్పటివరకు లొంగుబాటు చేసిన 73 మంది సాయుధ సభ్యులకు లక్షల రూపాయల నగదు రివార్డులు, తక్షణ సహాయం మరియు పునరావాస సదుపాయాలు అందించబడ్డాయి.

ఆదివాసీ ప్రజలకు విజ్ఞప్తి మీరు నమ్మకంతో కానీ, భయంతో కానీ మావోయిస్టులకు సహకరిస్తే, మీ ప్రాంతాలు అభివృద్ధి చెందవు. అభివృద్ధి కేవలం ప్రజాస్వామ్య ప్రభుత్వాల ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది. ప్రజల శాంతియుత జీవనం, అభివృద్ధి-మా పోలీసు శాఖ ధ్యేయం. అని జిల్లా ఎస్పీ శబరిష్ తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి : కలెక్టర్ సత్య శారద



వరంగల్, జులై 14:వరంగల్ కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి పెద్ద సంఖ్యలో వినతి పత్రాలు, ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాకు చెందిన ముగ్గురు వృద్ధులు తమ కుమారులు పట్టించుకోకుండా వేధిస్తున్నారని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దుగ్గొండి మండలం మహ్మదాపురం గ్రామానికి చెందిన యెలకంటి రాజమ్మ (75) తన ఇద్దరు కుమారులు పట్టించుకోకుండా వేధిస్తూ కొడుతున్నారని కలెక్టర్‌కు ఫిర్యాదు చేసింది. తనకున్న 3.15 ఎకరల చెలక, 36 గుంటల పొలంను ఇద్దరు కొడుకుల పేరు మీద మార్చినప్పటి నుంచి తనను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, తిరిగి తన పేరు మీద భూమిని రిజిస్టర్ చేయాలని ఫిర్యాదులో కోరింది. అలాగే సంగెం మండలం గవిచర్ల గ్రామానికి చెందిన ఎండీ మహబూబ అలీ, ఇమాంబీ దంపతులు తన కుమారుడు ఎండీ రహీమోద్దీన్ మంచి చెడ్డలు చూసుకోకుండా నగరంలో నివాసముంటున్నారని ఫిర్యాదు చేశారు.

తమకున్న 4 ఎకరాల భూమిని కుమారుడి పేరు మీద పట్టా చేయించానని తెలిపారు.

ప్రస్తుతం గవిచర్లలో నివాసముంటున్న ఇంటిని కూడా రిజిస్టేషన్ చేపించాలని వేధిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల భార్యభర్తల మిద్దరం చనిపోయినట్లు అధికారులకు తప్పుడు సమాచారం ఇస్తూ ఇంటిని తన పేరున మార్చుకునే ప్రయత్నాలు చేస్తున్నట్లు ఫిర్యాదులో తెలిపారు.

అలాగే దుగ్గొండి మండలం కేశవాపురంకు చెందిన రాంరెడ్డి (73) తన కుమారుడు తాను సంపాదించుకున్న 3.05 ఎకరాల భూమిని అక్రమంగా పట్టా చేసుకొని తన బాగోగులు పట్టించుకోవడం లేదని కలెక్టర్‌కు తెలిపారు. వయోవృద్ధుల చట్టం ప్రకారం తన కష్టార్జితమైన భూమిని తన పేరు మీద పట్టా చేయాలని కలెక్టర్‌ను కోరారు.

ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ గ్రీవెన్స్ సెల్‌లో స్వీకరించిన దరకాస్తులను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

ప్రజావాణికి వచ్చిన మొత్తం 150 దరఖాస్తులలో అధికంగా రెవెన్యూ శాఖకు చెందినవి 58 కాగా పీడీ హౌసింగ్‌కు 25, జీడబ్ల్యూఎంసీ 13, ఇతర శాఖలకు సంబంధించినవి 54 దరఖాస్తులు స్వీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పీ సీఈవో రాంరెడ్డి, డీఆర్డీవో సల్యాదేవి, ఆర్డీవో ఉమారాణి, హౌసింగ్ పీడీ గణపతి, డీఏవో అనురాధ, డీసీవో నీరజ, డీబీసీడీవో పుష్పలత, ఏవో విశ్వప్రసాద్, వరంగల్, ఖిలావరంగల్ తహసీల్దార్లు ఎండీ ఇక్బాల్, బండి నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ దాడులు



అమరావతి, జులై 14:నంద్యాల జిల్లా కేంద్రంలో నకిలీ ఎరువులకు అడ్డాగా మారింది. గతంలో పలు ఎరువుల దుకాణాల్లో ఆనాటి జిల్లా కలెక్టర్ డాక్టర్ మణిజీర్ జిలాని సామాన్ ఆకస్మిక దాడులు చేసిన సంఘటనలు ఉన్నాయి. నంద్యాల జిల్లా కేంద్రంలో నకిలీ విత్తనాలు నకిలి ఎరువులకు నిలయంగా మారిందని నంద్యాల జిల్లా నుంచి పలువురు రాష్ట్రస్థాయికి అనేక ఫిర్యాదులు చేశారు. ఈ ఫిర్యాదుల పరంపర మేరకు సోమవారం కమిషనర్ అండ్ డైరెక్టర్ వ్యవసాయ శాఖ ( ఆదేశాల మేరకు జిల్లాలోని పలు ఎరువుల దుకాణాలపై రాష్ట్రస్థాయి విజిలెన్స్ తనిఖీ బృందం ఆకస్మిక తనిఖీలు చేపట్టింది. ఎరువుల దుకాణాల వద్ద సరైన ధ్రువ పత్రాలు లేని ఎరువులు రూ.1.54 లక్షల విలువ గల వాటిని సీజ్ చేశారు.

జిల్లాలోని పలు పురుగుమందులు, ఎరువుల దుకాణాలను, విత్తన దుకాణాలను, విత్తన శుద్ధి కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ తనిఖీలో రాష్ట్ర స్థాయి తనిఖీ బృందం, సహాయ వ్యవసాయ సంచాలకులు కమలాపురం నరసింహారెడ్డి, విజిలెన్స్ డిఎస్పి అనంతపురం నాగభూషణం, మండల వ్యవసాయ అధికారి ప్రసాద రావుతో కలిసి పలు విత్తన ఎరువుల, పురుగుమందుల దుకాణాల్లో, గోడౌన్లలో తనిఖీ చేశారు. విత్తనాలు, ఎరువుల నిల్వలను స్టాక్ రిజిస్టర్ లను, వివిధ రకాల అనుమతి పత్రాలను పరిశీలించారు. ఈ తనిఖీలో భాగంగా న్యూ వసువాహిని ఆగ్రో ఏజెన్సీస్ లో రూ.84 వేల విలువైన ఎరువులు, శివ సంతోష్ రెడ్డి ఏజెన్సీస్ లో రూ.70వేల విలువైన ఎరువులను సీజ్ చేశారు. సరైన ధ్రువపత్రాలు చూపించినందున తాత్కాలిక అమ్మకపు నిలుపుదల చేయడం జరిగిందన్నారు. రాష్ట్రస్థాయి తనిఖీ బృందం నరసింహారెడ్డి, నాగభూషణంలు మాట్లాడారు. విత్తన చట్టం, ఎఫ్ సి ఓ 1985 చట్టం ప్రకారం వ్యాపారం నిర్వహించుకోవాలని దుకాణదారులకు సూచించారు. దుకాణాలలో, గోడౌన్లలో స్టాక్ నిలువలను ప్రతిరోజూ మండల వ్యవసాయ అధికారులకు తెలియజేయాలన్నారు.

అలాగే స్టాక్ రిజిస్టర్లు, స్టాక్ బోర్డులను ప్రతిరోజూ అప్డేట్ చేయాలన్నారు. ఎరువులను, విత్తనాలను, పురుగుమందులను ఎం ఆర్ పి ధరల కంటే అధికంగా విక్రయించరాదన్నారు. ఎరువులు, విత్తనాలు కొన్న ప్రతి రైతుకు రసీదు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. ప్రభుత్వం నుంచి అనుమతి పొందిన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులను మాత్రమే విక్రయించాలని దుకాణదారులను హెచ్చరించారు. జిల్లాకు కేటాయించిన ఎరువులను జిల్లాలోనే విక్రయించాలని, జిల్లా దాటి అక్రమ మార్గంలో బయటపడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

విత్తనశుద్ధి కేంద్రాల యజమానులు ఫౌండేషన్ రిజిస్టర్, మొలకశాతం రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్ నిర్వహించాలన్నారు. ప్రాసెసింగ్ చేసేటప్పుడు విత్తనాలు కల్తీ జరగకుండా జాగ్రత్తగా ప్రాసెసింగ్ చేయాలని, విత్తనం సమాచారం అంతా విత్తనాల సంచిపై ఉండే విధంగా నిర్వహించుకోవాలన్నారు. నిబంధనలు పాటించని, చట్టాన్ని ఉల్లంఘించి ఎవరైనా వ్యాపారం నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భవిష్యత్తులో ఈ ఆకస్మిక తనిఖీలు నిరంతరంగా జరుగుతాయని తెలిపారు.

# భావ ప్రకటనా స్వేచ్ఛ ప్రాముఖ్యతను పౌరులు అర్థం చేసుకోవాలి : సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, జులై 14:భావ ప్రకటనా స్వేచ్ఛపై సుప్రీంకోర్టు సోమవారం కీలక వ్యాఖ్యలు చేసింది. పౌరులు తమ వాక్ స్వేచ్ఛ, భావ ప్రకటనా స్వేచ్ఛ విలువలను అర్థం చేసుకొని స్వీయ నియంత్రణ, సంయమనం పాటించాలని సూచించింది. సోషల్ మీడియాలో పెరుగుతున్న విభజన ధోరణులను నియంత్రించాలని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. 'తాము సెన్సార్‌షిప్ గురించి మాట్లాడటం లేదు. ప్రజలు తమంతట తామే బాధ్యత వహించాలి. తమ వ్యాఖ్యలతో సంయమనం పాటించాలి. సుప్రీంకోర్టు, రాష్ట్రం (ప్రభుత్వం) ఇలాంటి విషయాల్లో జోక్యం చేసుకోవాలని ఎవరూ కోరుకోరు. అందువల్ల ప్రజలే స్వయంగా బాధ్యత తీసుకోవడం చాలా ముఖ్యం.

సోషల్ మీడియా, సమాజంలో ఉద్రిక్తతలను వ్యాప్తి చేసే ఇతర వేదికలపై ఏమీ చెప్పొద్దు' అని కోర్టు పేర్కొంది. పౌరుల్లో సోదరభావ స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరాన్ని సుప్రీంకోర్టు నొక్కి చెప్పింది. వేర్పాటువాద ఆలోచనలు వేగంగా వ్యాప్తి చెందుతున్న నేటికాలంలో పౌరులు ఆలోచనాత్మకంగా మాట్లాడాలని సూచించింది. విచారణ సందర్భంగా.. సర్వోన్నత న్యాయస్థానం 'మేం భావ ప్రకటనా స్వేచ్ఛకు వ్యతిరేకం కాదు. కానీ, రాజ్యాంగంలో దానిపై ఇప్పటికే సహేతుకమైన పరిమితులు ఉన్నాయి. ప్రజలు ఈ పరిమితులను పాటించాలి' అని చెప్పింది.

సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన, రెచ్చగొట్టే పోస్టులపై ఆందోళన వ్యక్తం చేస్తూ దాఖలైన పిటిషన్‌కు సంబంధించిన కేసును విచారిస్తున్న సమయంలో సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఆన్‌లైన్‌లో భావ ప్రకటనా స్వేచ్ఛ, సమాజంలో సామరస్యాన్ని కొనసాగించే ప్రవర్తనా నియమావళిని రూపొందించవచ్చా? అని కోర్టు పరిశీలిస్తోంది. సోషల్ మీడియాలో హిందూ దేవతలపై అభ్యంతరకరమైన పోస్టులను పోస్ట్ చేసినందుకు తనపై దాఖలైన అనేక ఎఫ్ఐఆర్‌ల నుంచి ఉపశమనం కోరుతూ వజాహత్ ఖాన్ దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయమూర్తులు బీవీ నాగరత్న, కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం విచారిస్తున్నది.

ఇంతకు ముందు జూన్ 23న వజాహత్ ఖాన్‌కు అరెస్టు నుంచి కోర్టు మధ్యంతర ఉపశమనం కల్పించింది. జులై 14 వరకు పొడిగించారు. తన పాత ట్వీట్ల కారణంగా అసోం, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాల్లో తనపై కేసులు నమోదయ్యాయని కోర్టుకు తెలిపారు. సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ శర్మిష్ఠ పనౌలిపై తాను గతంలో ఫిర్యాదు చేశానని.. ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని పేర్కొన్నారు. వజాహత్ ఖాన్‌కు ఇచ్చిన అరెస్టు నుంచి మధ్యంతర ఉపశమనాన్ని తదుపరి విచారణ వరకు కోర్టు పొడిగించింది. అలాగే, స్వీయ నియంత్రణ, బాధ్యతతో పౌరులు భావ ప్రకటనా స్వేచ్ఛను ఎలా ఉపయోగించుకోవాలో అనే అంశంపై సహాయం చేయాలని సర్వోన్నత న్యాయస్థానం న్యాయవాదులను కోరింది.

# ద్విచక్ర వాహనాలు దొంగలించిన వ్యక్తి అరెస్ట్

వరంగల్, జులై 14:వరంగల్ నగరంలో ద్విచక్ర వాహనాల దొంగతనాలతో పాటుగా పాన్‌షాపులు, కిరాణ షాపులు, బార్ షాపులు, ఇండ్లతో దొంగతనాలకు పాల్పడిన వ్యక్తి మట్టెవాడ పోలీసులు అరెస్ట్ చేశారు. సోమవారం మట్టెవాడ సీఐ గోపి తెలిపిన వివరాల ప్రకారం.. పోచమ్మమైదాన్ ప్రాంతానికి చెందిన బరుపట్ల సాయి ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అండర్ బ్రిడ్జి ప్రాంతంలో ద్విచక్ర వాహనాన్ని దొంగిచడంతో పాటుగా పలు చిల్లర దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. ఇటీవల దేశాయిపేట 80ఫీట్ల రోడ్డులో మరో వాహనాన్ని దొంగిలించి ఆదే వాహనంతో యాక్సిడెంట్ చేసి పారిపోయినట్లు తెలిపారు.

మరుసటి రోజు దేశాయిపేట రోడ్డులోని ప్రముఖ బుస్టాల్ ముంద పార్కింగ్ చేసివున్న వాహనాన్ని దొంగిలించి అదే వాహనంపై తిరుగుతున్న వ్యక్తిని ఆటో నగర్ జంక్షన్ వద్ద పోలీసులు వాహనాల తనిఖీ చేస్తున్న పోలీసులు గుర్తించి నిందితుడిని అరెస్ట్ చేశారు. నిందితుడు దొంగిలించిన వాహనాలను సీజ్ చేసి, కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచినట్లు సీఐ తెలిపారు. నిందితుడిని అరెస్ట్ చేయడంతో చాకచక్యంగా వ్యవహరించిన పోలీస్ సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

# ప్రజావాణితో సమస్యల పరిష్కారం.. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

## ప్రజావాణికి 244 దరఖాస్తులు

రాజన్న సిరిసిల్ల, జులై 14:(నేటినిజం ప్రతినిధి):



ప్రజావాణితో ప్రజా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణికి మొత్తం 244 దరఖాస్తులు వచ్చాయి.

అందులో రెవెన్యూ శాఖకు 75, హౌసింగ్ శాఖకు 64, డీఆర్డీఓ కు 32, ఉపాధి కల్పన అధికారికి 15, జిల్లా విద్యాధికారికి 11, ఎస్ డీసీ, జిల్లా పంచాయతీ అధికారికి ఏడు చొప్పున, జిల్లా వ్యవసాయ అధికారికి 6, నీటి పారుదల శాఖకు 4, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్లకు 3, ఏడీ మైన్స్, జిల్లా వైద్యాధికారి కి రెండు చొప్పున, ఎక్సైజ్ శాఖ, జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా అటవీ శాఖ, మత్స్య శాఖ, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈఓ, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, ఏడీఎస్ ఎల్ ఆర్, సీపీఓ, ఈడీఎంకు ఒకటి చొప్పున వచ్చాయి.

ఆయా అర్జీలు క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, జెడ్పీ సీఈఓ వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మిక సమస్యలపై సమరశీల పోరాటాలు : పొన్నం వెంకటేశ్వరరావు



ఖమ్మం, జులై 14: వ్యవసాయ కూలీలకు ఎంతోమందికి ఉపాధి కల్పిస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని, వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించనున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు తెలిపారు. బోనకల్లు మండల కేంద్రంలోని వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ వర్క్ షాపు బట్టు పురుషోత్తం అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో విఫలమైనట్లు తెలిపారు. వ్యవసాయ సీజన్ ముగిసిన తర్వాత పనులు లేక కూలీలు ఆంధ్రా ప్రాంతానికి ఉపాధి కోసం వలస పోతున్నారన్నారు.

ప్రభుత్వాలు ప్రజా సమస్యలను గాలికి వదిలేసి పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం పని చేస్తున్నాయని విమర్శించారు. మధిర డివిజన్ వ్యాప్తంగా ఈనెల 25 నాటికి అన్ని గ్రామాల్లో వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కమిటీలను వేయాలని, 28 నాటికి మండల మహాసభలు పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని సీతారామ ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన నిధులు మంజూరు చేసి పూర్తి చేయాలన్నారు. గోదావరి జలాలను పాలేరులో కలపడం వల్ల ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వ్యవసాయానికి తిరుగుండదన్నారు. రైతులకు పుష్కలంగా సాగునీరు లభిస్తుందని దీని ఫలితంగా కూలీలకు ఉపాధి దొరుకుతుందన్నారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి కిలారు సురేశ్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బంధం శ్రీనివాసరావు, వత్సవాయి జానకి రాముల, వేల్పుల భద్రయ్య, మంద సైదులు, కొమ్మినేని సీతారాములు, ఉప్పర శ్రీను, కొండా నాగేశ్వరరావు, చట్టు వీరబాబు, జివిఆర్ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# 'రామన్నపేటను నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలి'

నల్గొండ, జులై 14: రామన్నపేటను నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని నియోజకవర్గ సాధన సమితి నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని సుభాశ్ సెంటర్‌లో రామన్నపేట నియోజకవర్గ ఏర్పాటు ఆవశ్యకతపై రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డీ లిమిటేషన్‌లో భాగంగా రద్దయిన రామన్నపేట నియోజకవర్గాన్ని తిరిగి పునరుద్ధరించాలన్నారు. పాతతాలుకా, పాత నియోజకవర్గ కేంద్రమైన రామన్నపేటలో ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ స్థలాలు ఉన్నాయన్నారు.

పార్టీలకు అతీతంగా రామన్నపేట నియోజకవర్గ ఏర్పాటుకు అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. బొడ్డుపల్లి లింగయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్‌కే చాంద్, కంభంపాటి శ్రీనివాస్, వల్ల నరేందర్, పుల్లపు దుర్గయ్య, ఎర్ర రమేశ్, పోతరాజు శంకరయ్య, గంగాపురం యాదయ్య, వర్కాల గోపాల్, నోములు శంకర్, జెట్టి శివ ప్రసాద్ పాల్గొన్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

## –జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

రాజన్న సిరిసిల్ల, జులై 14:(నేటినిజం ప్రతినిధి): ప్రజల వద్ద



నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎస్పి తెలిపారు. సోమవారం

నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 28 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# వేములవాడలో కూల్చివేత పనుల పరిశీలన

## –గోశాల పరిసరాలు నిత్యం శుభ్రంగా ఉండాలి
## –కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

రాజన్న సిరిసిల్ల, జులై 14:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ లో నిర్మాణాల కూల్చివేత



పనులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించారు. తిప్పాపూర్ ఆర్టీసీ బస్ స్టాండ్ ఎదురుగా ఉన్న పలు నిర్మాణాలను అధికారులు సోమవారం ఉదయం కూల్చి వేయిస్తుండగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా నిర్వాసితులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. రోడ్డు నిర్మాణంతో భక్తులు, ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని వివరించారు.

గోశాలలో ఆకస్మిక తనిఖీ

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ లోని గోశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా గోశాలలోని జీవాలు, ఆవరణను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.

గోశాల ఆవరణను నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు. ఇటీవల నియమించిన సిబ్బందికి డ్రెస్ కోడ్ వారి పేర్లతో ఉండాలని సూచించారు. జీవాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, సంరక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. తిప్పాపూర్ లోని ప్రాథమిక పాఠశాలలో కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పాఠాలు చదివించారు. ప్రతి విద్యార్థితో అన్ని పాఠ్యాంశాలు నిత్యం చదివించాలని, రాయించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో పిల్లల హాజరు వివరాలు అడిగి తెలుసుకున్నారు.

పిల్లలకు అందిస్తున్న కోడిగుడ్లు, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. పిల్లలకు పౌష్టికాహారం అందిస్తూ పాఠాలు బోధించాలని సూచించారు.

కార్యక్రమంలో వేములవాడ ఆర్డీవో రాధాబాయి, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# 18 నుండి బీఆర్ఎస్ నకిరేకల్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్

## – ప్రసన్నరాజ్

నల్గొండ, జులై 14: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి జన్మదినాలను పురస్కరించుకుని ఈ నెల 18న నకిరేకల్ పట్టణంలోని మినీ స్టేడియంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించనున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు నలగాటి ప్రసన్నరాజ్ తెలిపారు. సోమవారం నకిరేకల్ పట్టణంలోని తన స్వగృహం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 18వ తేదీన జగదీశ్‌రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. మొదటి బహుమతిగా రూ.1,00,116, రెండో బహుమతి గా రూ.50,116 విజేతలకు అందజేయనున్నట్లు చెప్పారు.

నార్కట్‌పల్లి మాజీ ఎంపీపీ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ.. టోర్నమెంట్‌ను నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ప్రారంభించనున్నట్లు తెలిపారు. ముగింపు రోజు 24వ తేదీన మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిచే బహుమతుల ప్రదాన కార్యక్రమం ఉంటుందన్నారు. మాజీ ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ టోర్నమెంట్‌లో ప్రతి పల్లె, పట్టణాల్లో ఉన్న యువత పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఊట్కూరి ఏడుకొండలు, వంటెపాక సుందర్, యాతాకుల సోమయ్య, చెరుకు వెంకటాద్రి, చౌగోని శంకర్‌గౌడ్, నూక సైదులు, మేకల రమేశ్, పాలడుగు ఏసు, చింతమల్ల శ్రీను పాల్గొన్నారు.

# ప్రమాదానికి గురైన విమానంలో ఎలాంటి లోపాలూ లేవు

## –విమానం టేకాఫ్ అయిన తర్వాత రెండు స్విచ్‌లు ఎందుకు ఆగిపోయాన్నది అసలు ప్రశ్న
## – ప్రాథమిక నివేదికపై సమర్పించిన ఎయిర్ ఇండియా సీఈవో క్యాంప్‌బెల్ విల్సన్

న్యూ ఢిల్లీ జూలై 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్);అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం పై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ంంఎః).. కేంద్ర ప్రభుత్వానికి శనివారం ప్రాథమిక నివేదిక సమర్పించిన విషయం తెలిసిందే. మొత్తం 15 పేజీలతో ప్రాథమిక నివేదికలో కీలక విషయాలు వెల్లడించింది. విమానం టేకాఫ్ అయ్యాక ఇంధన కంట్రోలర్ స్విచ్‌లు సెకన్ పాటు ఆగిపోయినట్లు వెల్లడించింది. ఈ నివేదికపై ఎయిర్ ఇండియా సీఈవో క్యాంప్‌బెల్ విల్సన్ తాజాగా స్పందించారు. ప్రమాదానికి గురైన విమానంలో ఎలాంటి లోపాలూ లేవని తెలిపారు. విమానం నిర్వహణకు సంబంధించి తప్పనిసరి పనులన్నీ పూర్తిచేసినట్లు చెప్పారు. ఇంధన నాణ్యతలో లోపాలు, టేకాఫ్ సమయంలో ఎలాంటి అసాధారణ పరిస్థితులూ లేవని పేర్కొన్నారు. ప్రయాణానికి ముందు చేసిన బ్రీత్ అనలైజర్ ఫలితాల్లో పైలట్లు పాసైనట్లు వెల్లడించారు. అధికారుల సూచనల ఆధారంగా ఎప్పటికప్పుడు విమానాల్లో తనిఖీలు కొనసాగుతూనే ఉంటాయని చెప్పారు. ప్రమాదానికి కొన్ని రోజుల ముందే విమానాన్ని తనిఖీలు చేశామని.. సేవలకు అనుకూలంగా ఉన్నదని నిర్ధారించుకున్నాకే ఉపయోగించినట్లు చెప్పారు. ఏఏఐబీ సమర్పించిన ప్రాథమిక నివేదిక విషయంలో అప్పుడే తుది నిర్ణయానికి రావొద్దు అంటూ విజ్ఞప్తి చేశారు. జూన్ 12న అహ్మదాబాద్‌లో కూలిపోయి అగ్నికి అహుతైన ఎయిరిండియా విమాన ప్రమాదం ఇంధనం అందనందు వల్లే జరిగిందని విమాన ప్రమాద దర్యాప్తు బ్యూరో (ఏఏఐబీ) కేంద్ర ప్రభుత్వానికి శనివారం ప్రాథమిక నివేదిక సమర్పించింది.

ఈ నివేదిక ప్రకారం విమానం టేకాఫ్ అయ్యాక ఇంధన కంట్రోలర్ స్విచ్‌లు సెకను తేడాలో ఆగిపోయాయి. పైలట్ ఎందుకు స్విచ్ ఆఫ్ చేసినట్టని మరో పైలట్‌ను ప్రశ్నించాడని, తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం ఇచ్చినట్టు రిపోర్టులో ఉంది.కాక్‌పిట్‌లో అవే పైలట్ల ఆఖరి మాటలని ఏఏఐబీ వెల్లడించింది. తర్వాత పైలట్లు మేడే కాల్ ఇచ్చినట్టు తెలిపింది. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ స్పందించినప్పటికీ ఎలాంటి స్పందన రాలేదన్న ఏఏఐబీ.. ఈలోపే విమానం కూలిపోయిందని వివరణ ఇచ్చింది. 'క్షణాల్లో రెండు ఇంజిన్లకు ఫ్యూయల్ సరఫరా నిలిచిపోయింది. గాల్లోనే రెండు ఇంజిన్లు ఆగిపోయాయి' అని నివేదిక తెలిపింది. విమానం టేకాఫ్ అయిన తర్వాత రెండు స్విచ్‌లు ఎందుకు ఆగిపోయాన్న దానిపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు ఇంధన స్విచ్‌లను ఎయిర్ ఇండియా సంస్థ రెండుసార్లు మార్చినట్లు సమాచారం.

# గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రవాణా : ఎమ్మెల్యే గండ్ర

## –బస్సు సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్



భూపాలపల్లి , జులై 14: గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలం జూబ్లీనగర్ గ్రామంలో సోమవారం పరకాల ఆర్టీసీ డీఎం ఇతర అధికారులు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే జూబ్లీనగర్ బస్సు సర్వీసును ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలకు మహాలక్ష్మీ పేరిట ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించినట్లు తెలిపారు. పరకాల టు ములుగు వయా రేగొండ, జూబ్లీనగర్, బండారుపల్లి సర్వీసును అందరూ తప్పక సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. బస్సును ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే ప్రయాణీకులు ఆర్టీసీ డీఎంతో కలిసి జూబ్లీనగర్ నుండి భీమ్ నగర్ తండా మీదుగా కొత్తపల్లి వరకు బస్సులో ప్రయాణం చేశారు.

# డీజిల్ తరలిస్తున్న గూడ్స్ రైలులో మంటలు

## –తమిళనాడులోని తిరువల్లూరు సమీపంలో భారీ అగ్నిప్రమాదం
## –చెన్నై–అరక్కోణం మధ్య రైళ్ల రాకపోకలు నిలిపివేత
## –ప్యాసింజర్ రైళ్లను దారిమళ్లింపు

చెన్నై జూలై 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: తమిళనాడులోని తిరువల్లూరు సమీపంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. డీజిల్ తరలిస్తున్న గూడ్స్ రైలులో మంటలు అంటుకున్నాయి. ఇండియన్ ఆయిల్ కంపెనీ డీజిల్‌తో 52 వ్యాగన్లతో కూడిన గూడ్సు రైలు చెన్నై పోర్టు నుంచి బెంగళూరుకు వెళుతున్నది. ఈ క్రమంలో తిరువల్లూరు సమీపంలో రైలోలోని ఓ వ్యాగన్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్రమంగా అవి ఐదు వ్యాగన్లకు వ్యాపించడంతో భారీగా మంటలు ఎగసిపడుతున్నాయి. దీంతో ఆ ప్రాంతంలో నల్లటి పొగలు దట్టంగా అలముకున్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపుచేసేందుకు యత్నిస్తున్నారు. రెండు ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. కాగా, ప్రమాదం నేపథ్యంలో అప్రమత్తమైన రైల్వే అధికారులు ముందు జాగ్రత్త చర్యగా విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. అదేవిధంగా చెన్నై–అరక్కోణం మధ్య రైళ్ల రాకపోకలను ఆపివేశారు. ప్యాసింజర్ రైళ్లను దారిమళ్లిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియ్సా ఉన్నది.

# ఎలుకలు ఏకంగా 800 సీసాల లిక్కర్ తాగాయట..!

జార్ఖండ్ జూలై 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );మద్యం వ్యాపారులు లక్షల రూపాయల విలువ చేసే లిక్కర్‌ను మాయం చేశారు. ఎక్సైజ్ అధికారుల తనిఖీల్లో విషయం బయటపడింది. లిక్కర్ ఏమైందని ప్రశ్నించిన అధికారులకు మద్యం వ్యాపారులు వింత సమాధానం చెప్పారు. ఎలుకలు తాగడంవల్లే మద్యం మాయమైందని తెలిపారు. దాంతో కంగుతినడం అధికారుల వంతయ్యింది.జార్ఖండ్‌లో ఈ ఏడాది సెప్టెంబర్ 1 నుంచి నూతన మద్యం పాలసీని అమల్లోకి తీసుకురానున్నారు. నూతన మద్యం పాలసీలో భాగంగా మద్యం బిజినెస్‌పై అజమాయిషీని ప్రైవేట్ లైసెన్స్‌దారులకు బదిలీ చేయనున్నారు. ప్రభుత్వంపై భారాన్ని తగ్గించడం కోసం, వ్యాపారంలో పారదర్శకత కోసం నూతన పాలసీని తీసుకొస్తున్నట్లు జార్ఖండ్ సర్కారు తెలిపింది.నూతన మద్యం పాలసీ నేపథ్యంలో ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మద్యం స్టాక్ లెక్కలు తేల్చాలని నిర్ణయించింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎక్సైజ్ అధికారులు మద్యం స్టాక్ లెక్కలు వేస్తున్నారు. ఈ క్రమంలోనే ధన్‌బాద్ ఏరియాలో మద్యం స్టాక్‌ను తనిఖీ చేసేందుకు వెళ్లారు. అక్కడ ఏకంగా 800 సీసాల ఇండియా మేడ్ విదేశీ మద్యం మాయమైంది.దీనిపై ధన్‌బాద్ మద్యం వ్యాపారులను వివరణ కోరగా.. లెక్కరాకుండాపోయిన 800 సీసాల మద్యాన్ని ఎలుకలు తాగాయని చెప్పారు. మద్యం సీసాల మూతలను కొరికేసి నేలపాలు చేశాయని ఆరోపించారు. దాంతో అధికారులు షాకయ్యారు. నమ్మశక్యంగా లేని సమాధానం చెప్పిన మద్యం వ్యాపారులకు చీవాట్లు పెట్టారు. మిస్సయిన స్టాక్ విలువకు సమానంగా ప్రభుత్వానికి పరిహారం చెల్లించాలని నోటీసులు ఇచ్చారు.

# రాష్ట్రంలో నూతన వసతి గృహాలతో పాటు అనుబంధ వసతి గృహాలను ఏర్పాటు చేయాలి

## - తెలంగాణ రాష్ట ఈ బి సి సంఘం రాష్ట అధ్యక్షులు కోట్రా ప్రభాకర్ రెడ్డి.



హైదరాబాద్ జూలై 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల డిమాండ్ లకు అనుగుణంగా నూతన కళాశాల వసతి గృహాలను పెంచాలని తెలంగాణ రాష్ట్ర ఈ బి సి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోట్రా ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. అలాగే నూతన వసతి గృహాలతో పాటు అనుబంధ వసతి గృహాలను ఏర్పాటు చేయాలి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశం లో మాట్లాడుతూ ఇప్పటికే ఉన్న కళాశాల వసతి గృహాలకు అదనంగా సీట్లను మంజూరు చేస్తూనే అనుబంధ వసతి గృహాలకు అనుమతులు ఇస్తూ, నూతన వసతి గృహాలను ఏర్పాటు చేయాలని కోరుతు పలుమార్లు బీసీ సంక్షేమ శాఖ ఉన్నతాధికారులకు తెలంగాణ రాష్ట్ర ఈ బీసీ సంఘం తరపున వినతి పత్రాలను సైతం ఇచ్చినప్పటికీ నేటి వరకు స్పందించక పోవడం శోచనీయమన్నారు.. ఉన్నత అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లకుండా సమస్యను పరిష్కరించకుండా. పేద, బడుగు బలహీన, వర్గ విద్యార్థులలో ప్రభుత్వం పట్ల చెడ్డ పేరు తెస్తున్నారన్న ఆయన ఆరోపించారు. విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రహించి రాష్ట్రంలో నూతనంగా బీసీ కళాశాల వసతి గృహాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఇప్పటికే ఫ్రీ మెట్రిక్ హై స్కూల్ వసతి గృహాలలో విద్యార్థులు లేక మూతపడ్డాయి ఆ వసతి గృహాలను కళాశాల వసతి గృహాలుగా అనుమతులు ఇవ్వాలని ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. పేద బడుగు బలహీనవర్గ విద్యార్థులు ఇప్పటికే ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకుని వసతి గృహాలలో అవకాశం లేక రైల్వేస్టేషన్లో, బస్టాప్లను, బస్టాండ్లను, పునరావస, కేంద్రాలుగా చేసుకుంతున్నరన్నారు. .2025-2026 విద్యా సంవత్సరం ప్రారంభమై నేటికి 45 రోజులు గడిచిన విద్యార్థికి వసతులు లేక కళాశాలకు వెళ్లలేక తిరిగి సొంత ఊరికి వెళ్ళిపోతున్నారాణి, పేద వర్గాల వారికి ఉన్నత విద్య అందని ద్రాక్షలా మిగిలిందని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. ఈ సమావేశంలో అడ్వకేట్ సతీష్, అడ్వకేట్ హరికృష్ణ, కోశాధికారి రాజు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ ప్రోత్సాహం –యువ క్రీడాకారుల్లో ఉత్సాహం

## –స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే శివసేనారెడ్డి

హైదరాబాద్ జూలై 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్);సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం క్రీడలకు ఇస్తున్న ప్రాధాన్యతతో తెలంగాణ క్రీడారంగా ముఖచిత్రం పూర్తి గా మారిపోయిం దని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే శివసేన రెడ్డి అన్నారు. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ గాపదవి బాధ్యతలు చేపట్టిన ఏడాది పూర్తి అయిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ,స్పోర్ట్స్ అథారిటీ ద్వారా చేపట్టిననిరంతర క్రీడా కార్యక్రమాలు తెలంగాణ క్రీడారంగము లో ఎన్నో మార్పులు తీసుకొచ్చిందని అన్నారు.

# ఉప్పాల హారికపై దాడి చేసి రివర్స్ కేసు పెట్టడం దారుణం

## – ఇంతకంటే సైకో ప్రభుత్వం మరొకటి లేదు: పేర్నినాని


అమరావతి జూలై 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: టిడిపి ఉప్పాల హారికపై దాడి చేసి రివర్స్ కేసు పెట్టడం దారుణం అని మాజీ మంత్రి పేర్నినాని తెలిపారు. ఎపి మంత్రి నారా లోకేష్ డైరెక్షన్ లోనే తప్పుడు కేసులు పెడుతున్నారని అన్నారు. పేర్నినాని మీడియాతో మాట్లాడుతూ.. టిడిపి మహిళా కార్యకర్తతో తప్పుడు ఫిర్యాదు చేయించారని, ఫ్లెక్సీని చించి గాయపడితే కారుతో ఢీకొట్టారని ఫిర్యాదు చేశారని విమర్శించారు. ఇంతకంటే సైకో ప్రభుత్వం మరొకటి లేదని మండిపడ్డారు. మంత్రి కొల్లు రవీంద్రకు డబ్బులున్న ప్రశాంతి రెడ్డి మహాతల్లి అయ్యిందని, మహాతల్లి నుంచి కొల్లు రవీంద్రకు ముడుపులు వస్తున్నాయని తెలియజేశారు. మూటలు వస్తున్నాయనే ప్రశాంతి రెడ్డిని మహాతల్లి అంటున్నారని చెప్పారు. గుడివాడలో అల్లర్లు సృషించాలని ప్రయత్నించింది టిడిపి కాదా? అని ప్రశ్నించారు. 13 నెలలుగా తప్పుడు కేసులే పనిగా పెట్టుకున్నారని పేర్నినాని ధ్వజమెత్తారు.

# త్వరలో భారత్‌లో ఎలాన్ మస్క్ కంపెనీ స్టార్‌లింక్ శాటిలైట్ ఆధారి ఇంటర్‌నెట్ సేవలు

న్యూ డిల్లీ జూలై 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ).ఎలాన్ మస్క్ కంపెనీ స్టార్‌లింక్ శాటిలైట్ ఆధారి ఇంటర్‌నెట్ సేవలో త్వరలో భారత్‌లో మొదలుకానున్నాయి. సేవలను ప్రారంభించేందుకు స్టార్ లింక్ తుది ఆమోదాన్ని పొందింది. ఇప్పటికే స్టార్‌లింక్ సేవలు 100 కంటే ఎక్కువ దేశాల్లో అందుబాటులో ఉన్న విషయం తెలిసిందే. లైవ్ స్కై వ్యూతో ఎక్కడైనా సేవలు పని చేయనున్నాయి. దాంతో భారత్‌లో అత్యంత మారుమూల ప్రాంతాల్లోనూ ఇంటర్‌నెట్ సౌకర్యం అందుబాటులోకి రానున్నది. IN-SPACE (ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్) భారతదేశంలో ఐదు సంవత్సరాల పాటు వాణిజ్య కార్యకలాపాల కోసం స్టార్‌లింక్‌కు ఆమోదం తెలిపింది. 2030 జులై 7 వరకు చెల్లుబాటు కానున్నది .కంపెనీ జెన్–1 ఉపగ్రహాల ద్వారా సేవలను అందించనున్న భారత్‌లో శాటిలైట్ ఇంటర్‌నెట్ సేవలు అందించేందుకు అనుమతి పొందిన మూడో కంపెనీగా స్టార్‌లింక్ నిలిచింది. ఇంతకు ముందు వన్‌వెబ్, జియోకు అనుమతి లభించింది. లైసెన్స్ మంజూరైనప్పటికీ స్టార్‌లింక్ ఇంకా గ్రౌండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను నిర్మించాల్సి ఉంటుంటి. అలాగే స్పెక్ట్రమ్‌ను పొందడంతో పాటు భద్రతా స్టాండర్డ్ తనిఖీలను సైతం పూర్తి చేయాల్సి ఉంటుంది. రాయిటర్స్ నివేదిక ప్రకారం.. ఈ ఏడాది లోనే స్టార్‌లింక్ సేవలు ప్రారంభమయ్యే అవకాశాలున్నాయి. స్టార్‌లింక్ ఫైబర్ ఆప్టిక్ వంటి గ్రౌండ్–ఆధారిత మౌలిక సదుపాయాలపై ఆధారపడి నడవదు. వేలకొద్ది ఉపగ్రహాల నెట్‌వర్క్ ద్వారా శాటిలైట్ ఇంటర్‌నెట్ అందుతుంది. ఇవి లేజర్ ద్వారా ఒకదానితో అనుసంధానమవుతాయి. వేగంగా ఇంటర్‌నెట్‌ను అందిస్తుంది.స్టార్‌లింక్‌తో జియో ఒప్పందం కుదుర్చుకుంది. రిటైల్ స్టోర్‌లలో డివైజ్‌లను విక్రయించాలని యోచిస్తున్నది. మారుమూల ప్రాంతాలలో ఇంటర్నెట్ అందించడానికి స్టార్‌లింక్ తో సైతం ఎయిర్‌టెల్ ఒప్పందం చేసుకుంది. భారతదేశంలో స్టార్‌లింక్ బీఎస్ఎన్ఎల్ 'డైరెక్ట్ టు డివైజ్' పేరుతో పోటీ ఇస్తున్నది. శాటిలైట్, మొబైల్ నెట్‌వర్క్‌లను కనెక్ట్ చేయడం ద్వారా ఆండ్రాయిడ్ డివైజ్‌లలో నేరుగా ఇంటర్నెట్ అందించే సేవలపై కంపెనీ పని చేస్తున్నది. ఈ సాంకేతికతతో మారుమూల ప్రాంతాల్లోనూ మొబైల్ కనెక్టివిటీ సమస్యను పరిష్కారం కానున్నది. ఇదిలా ఉండగా.. స్టార్‌లింక్ హార్డ్‌వేర్ కిట్ (స్టాండర్డ్) రూ.30వేలు, హార్డ్‌వేర్ కిట్ (మినీ) రూ.43వేలు, ప్రమోషనల్ ప్లాన్ నెలకు రూ.900, అన్‌లిమిటెడ్ ప్లాన్ నెలకు రూ.3వేల వరకు ప్యాకేజీ ధర నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

# తన కూతురు వివాహానికి రావాలని కోరుతూ ఆహ్వానపత్రికను అందజేస్తున్న జగ్గారెడ్డి

న్యూ డిల్లీ జూలై 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ఆగస్టు 7న జరిగే తన కూతురు జయరెడ్డి వివాహానికి రావాలని కోరుతూ ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని న్యూ డిల్లీ లో రాహుల్ గాంధీ నివాసం లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, ఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డిలు కలిసి కుటుంబ సమేతంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీకి తిలకం దిఒద్ది వివాహ పత్రికని తెలుగు సాంప్రదాయబద్దంగా అందజేశారు.



# రాష్ట్రంలో నూతన వసతి గృహాలతో పాటు అనుబంధ వసతి గృహాలను ఏర్పాటు చేయాలి

## –తెలంగాణ రాష్ట్ర ఈ బి సి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోట్రా ప్రభాకర్ రెడ్డి.

హైదరాబాద్ జూలై 14 (ఉదయం ప్రతినిధి );తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల డిమాండ్ లకు అనుగుణంగా నూతన కళాశాల వసతి గృహాలను పెంచాలని తెలంగాణ రాష్ట్ర ఈ బి సి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోట్రా ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. అలాగే నూతన వసతి గృహాలతో పాటు అనుబంధ వసతి గృహాలను ఏర్పాటు చేయాలి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశం లో మాట్లాడుతూ ఇప్పటికే ఉన్న కళాశాల వసతి గృహాలకు అదనంగా సీట్లను మంజూరు చేస్తూనే అనుబంధ వసతి గృహాలకు అనుమతులు ఇస్తూ, నూతన వసతి గృహాలను ఏర్పాటు చేయాలని కోరుతు పలుమార్లు బీసీ సంక్షేమ శాఖ ఉన్నతాధికారులకు తెలంగాణ రాష్ట్ర ఈ బీసీ సంఘం తరపున వినతి పత్రాలను సైతం ఇచ్చినప్పటికీ నేటి వరకు స్పందించక పోవడం శోచనీయమన్నారు.. ఉన్నత అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లకుండా సమస్యను పరిష్కరించకుండా. పేద, బడుగు బలహీన, వర్గ విద్యార్థులలో ప్రభుత్వం పట్ల చెడ్డ పేరు తెస్తున్నారన్న ఆయన ఆరోపించారు. విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రహించి రాష్ట్రంలో నూతనంగా బీసీ కళాశాల వసతి గృహాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఇప్పటికే ఫ్రీ మెట్రిక్ హై స్కూల్ వసతి గృహాలలో విద్యార్థులు లేక మూతపడ్డాయి ఆ వసతి గృహాలను కళాశాల వసతి గృహాలుగా అనుమతులు ఇవ్వాలని ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. పేద బడుగు బలహీనవర్గ విద్యార్థులు ఇప్పటికే ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకుని వసతి గృహాలలో అవకాశం లేక రైల్వేస్టేషన్లో, బస్టాప్లను, బస్టాండ్లను, పునరావస, కేంద్రాలుగా చేసుకుంతున్నరన్నారు. .2025–2026 విద్యా సంవత్సరం ప్రారంభమై నేటికి 45 రోజులు గడిచిన విద్యార్థికి వసతులు లేక కళాశాలకు వెళ్లలేక తిరిగి సొంత ఊరికి వెళ్ళిపోతున్నారాణి, పేద వర్గాల వారికి ఉన్నత విద్య అందని ద్రాక్షలా మిగిలిందని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు.

# కౌమార యువతలో జీవన నైపుణ్యాల అభివృద్ధికి లయన్స్ క్లబ్బుల కృషి హర్షణీయం - ప్రథమ ఉప గవర్నర్ లయన్ మోర భద్రేశం




హైదరాబాద్, జులై 14:నేడు ఏఐ యుగపు డిజిటల్ కౌమార యువతలో జీవన నైపుణ్యాలు పెంపొందించడానికి కోట్ల రూపాయలు వెచ్చించి లయన్స్ అంతర్జాతీయ సంస్థ ఎనలేని అమూల్యమైన కృషి చేస్తున్నదని ప్రథమ జిల్లా ఉప గవర్నర్ మోరె భద్రేశం అన్నారు. ఈ రోజు కరీంనగర్‌కు చెందిన సిద్ధార్థ విద్యా సంస్థలో లయన్స్ క్లబ్ ఆఫ్ శాతవాహన ఏర్పాటు చేసిన రెండు రోజుల ఉపాధ్యాయ శిక్షణా కార్యశాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నేటి పిల్లలు అవాంఛనీయ అలవాట్లకు బానిసలు అవుతున్నారని, వారిలో సకారాత్మక మార్పులను తేవడానికి అంతర్జాతీయ లయన్స్ సంస్థ పాఠశాల టీచర్లకు శిక్షణ ఇస్తూ, ఆ శిక్షణ పొందిన ఉపాధ్యాయులు తిరిగి తమ విద్యార్థులకు శిక్షణ ఇవ్వడానికి సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ కౌమార యువతలో నైపుణ్యాల బోధన తర్వాత ప్రతి విద్యార్థికి ధృవపత్రం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిద్ధార్థ పాఠశాలల అధిపతి దాసరి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ నేటి పాఠశాల యువతకు తగిన వ్యక్తిత్వ నిర్మాణానికి సంబంధించిన శిక్షణ తరగతులు అవసరమని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని తమ పాఠశాలలో అమలు చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన లయన్ డి. తిరుపతి రెడ్డితో పాటు కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి, గాలిపల్లి వెంకట్, కె రాజెందర్ రెడ్డి, ఇనుగుర్తి రమేష్, వి జగదీశ్వరాచారి, మాస్టర్ ట్రేనర్ కె రేణుక, శశికాంత్ వర్మ, జి. చంద్రశేఖర్, పి సురెందర్, సిద్ధార్థ పాఠశాలలకు చెందిన 30 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రోడ్ల మీద ప్రేమ జంటల కృత చేష్టలు..నెటిజన్‌లు తీవ్ర విమర్శలు

హైదరాబాద్ జూలై 14 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఈ మధ్య కాలంలో కొన్ని ప్రేమ జంటలు విపరీత పోకడలు పోతున్నాయి. ఏ మాత్రం సిగ్గూఎగ్గూ లేకుండా, అందరూ చూస్తున్నారనే విషయాన్ని పట్టించుకోకుండా బహిరంగ ప్రదేశాల లోనే రొమాన్స్ చేస్తున్నాయి. మెట్రో రైళ్లు, రైల్వేస్టేషన్‌లు, బస్టాండ్‌లు, రోడ్లపై ఇలాంటి ఘటనలు తరచూ చోటుచేసుకుంటూనే ఉన్నాయి. తాజాగా హైదరాబాద్ లో అలాంటిదే మరో ఘటన జరిగింది.

అరాంఘర్ ఫ్లైవోవర్‌పై ఆదివారం రాత్రి ఓ ప్రేమ జంట బరితెగించింది. రన్నింగ్ బైక్‌పై ప్రమాదకరంగా కూర్చుని రొమాన్స్ చేసింది. యువతిని పట్రోల్ ట్యాంకుపై తనవైపు తిప్పి కూర్చోబెట్టుకుని యువకుడు బైకు నడిపాడు. రన్నింగ్ బైకుపై ఇద్దరూ ముద్దుల్లో మునిగితేలారు. రోడ్డుపై వాహనాల రాకపోకలు సాగుతున్నా ఆ జంట పట్టించుకోలేదు. వారి రొమాన్స్‌ను వెనుకాల మరో వాహన ంలో వెళున్న వాళ్లు మొబైల్‌లో రికార్డు చేశారు. దాంతో ఆ ప్రేమ జంట రొమాన్స్‌కు సంబంధించిన దృశ్యాలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆ వీడియోపై నెటిజన్‌లు తీవ్ర విమర్శలు చేస్తున్నారు.

# పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత

**-గత పదేళ్లలో బిఆర్ఎస్ ఒక్క రేషన్ కార్డు మంజూరు చేయలేదు**

**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**




రాజన్న సిరిసిల్ల, జులై 14:(నేటినిజం ప్రతినిధి): పేద ప్రజల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతను ఇస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. సోమవారం వేములవాడ పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వేములవాడ రూరల్ మండలం పరిధిలోని 9 కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్,అర్హులైన 44 మందికి 14 లక్షల 20 వేల విలువ గల, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అర్బన్, పట్టణ పరిధిలోని 10 లక్షల 72 వేల విలువ గల 32 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను రాష్ట్ర ప్రభుత్వ విప్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చిన కానీ ఇందిరమ్మ రాజ్యంలో గత ప్రభుత్వం అమలు చేస్తున్న ఒక్క పథకాన్ని కూడ రద్దు చేయకుండా నూతన పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.

గత పది సంవత్సరాల్లో పది రేషన్ కార్డులు కూడ ఇవ్వలేదన్నారు. తెలంగాణా వ్యాప్తంగా రేషన్ కార్డులు లేని వారికి కార్డులు ఇస్తూ వెంటనే 6 కిలోలో సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల 61 వేల నూతన రేషన్ కార్డులు మంజూరు,27 లక్షల 83 వేల అదునపు ఇంటి సభ్యులను రేషన్ కార్డుల్లో నమోదు చేసినట్లు తెలిపారు.

నిరుపేదలకు పక్క ఇంటి నిర్మాణం కోసం వారి స్వంత ఇంటి కలను సాకారం చేస్తూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుంద న్నారు. పేద ప్రజలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేయడం జరుగుతుందన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కేబినెట్ సమావేశంలో చారిత్రాత్మక నిర్ణయం తీసుకొని అమలు చేసేందుకు పంచాయతీ రాజ్ చట్టం-2018కి సవరణలు చేస్తూ ఆర్డినెన్స్ జారీ చేయాలని కేబినెట్ ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.




# మండల ప్రభుత్వ కార్యాలయాలను ఒకే దగ్గర ఏర్పాటు చేయండి.

**-ప్రజావాణిలో కలెక్టర్ కి బిజెపి కొత్తపల్లి మండల శాఖ వినతి...**

కరీంనగర్, జులై 14:(నేటినిజం ప్రతినిధి) కొత్తపల్లి మండలంలోని మండల ప్రభుత్వ కార్యాలయాల ను ఒకటే చోట ఏర్పాటు చేయాలని కోరుతూ మండల అధ్యక్షులు కుంట తిరుపతి ఆధ్వర్యంలో సోమవారం రోజున ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. కొత్తపల్లి మండలంలో ప్రధానమైన తాహసిల్దార్, మండల పరిషత్ , మండలఅగ్రికల్చర్ ఆఫీసర్, మండల విద్యాధికారి, కార్యాలయాలు ఒక్క దగ్గర కాకుండా వేరు వేరు ప్రాంతాలలో ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ తెలిపారు. కొన్ని మండలంలోని వేరువేరు ప్రాంతాల్లో ఉంటే మరికొన్ని కరీంనగర్ పట్టణంలో ఉన్నాయని పేర్కొన్నారు. తాసిల్దార్ కార్యాలయం పద్మ నగర్ లో, అగ్రికల్చర్ ఆఫీసర్ కార్యాలయం కార్ఖానా గడ్డలో, అలాగే మండల పరిషత్ కార్యాలయం సప్తగిరి కాలనీలో ఉ ండడం వలన ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని , కొందరు కార్యాలయాల చిరునామాల విషయంలో కన్ఫ్యూజ్ అవుతున్నారని తెలిపారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, మండల ప్రభుత్వ కార్యాలయాలన్నీ ఒకే ప్రాంతంలో ఏదో ఒకచోట ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఉ ంచాలని భారతీయ జనతా పార్టీ కొత్తపల్లి మండల నాయకులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అలాగే కరీంనగర్ పట్టణానికి కుత వేటు దూరంలో ఉండే మండల గ్రామాల యొక్క సబ్ రిజిస్టర్ ఆఫీసు గంగాధరలో ఉండడం కూడా సమస్యగా ఇబ్బందికరంగా మారిందని తెలిపారు. జిల్లా కేంద్రానికి దగ్గర ఉన్న తమ మండల ప్రజలను , రిజిస్ట్రేషన్ కోసం 20 కిలోమీటర్ల దూరంలో ఉండే గంగాధరకు వెళ్లాల్సిన పరిస్థితి ఉందని , దీన్ని కూడా మార్పు చేసి కరీంనగర్ సబ్ రిజిస్టర్ పరిధిలోకి కొత్తపల్లి మండలంలోని గ్రామాలను కూడా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కుంట తిరుపతి, నాయకులు జవ్వాజి రమేష్, కడార్ల రతన్ కుమార్ ,కోమటిరెడ్డి అంజన్ కుమార్ ,వేముల అనిల్ కుమార్ ,బోనాల నరేష్ ,పొర్తి అనిల్, కడారి శ్రీనివాస్, బైరెడ్డి వంశీ, ఇల్లెందుల ఆనంద్, మెరుగు మల్లేశం, ఆరె నరేష్, చిన్నబోయిన శ్రీనివాస్, సంపత్ చారి తదితరులు

# అదృశ్యమైన ఆరు రోజుల తర్వాత యమునా నదిలో శవమై తేలిన విద్యార్థిని

న్యూ ఢిల్లీ జూలై 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ఆరు రోజులుగా అదృశ్యమైన ఓ విద్యార్థిని యమునా నది లో శవమై తేలింది. ఈ ఘటన దేశ రాజధాని ఢిల్లీలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. త్రిపురకు చెందిన 19 ఏళ్ల స్నేహ దేబ్‌నాథ్ తన ఫ్యామిలీతో కలిసి ఢిల్లీలోని పర్యవరణ్ కాంప్లెక్స్ ప్రాంతంలో నివాసం ఉంటోంది. ఢిల్లీ విశ్వవిద్యాలయంలోని ఆత్మ రామ సనాతన్ ధర్మ కళాశాలలో బీఏ మ్యాథమెటిక్స్ చదువుతోంది. అయితే, స్నేహ జులై 7వ తేదీ ఉదయం నుంచి కనిపించకుండా పోయింది. స్నేహితురాలు పిటునియాను కలిసేందుకు సరాయ్ రోహిల్లా రైల్వే స్టేషన్‌కు వెళ్తున్నానని చెప్పి ఈనెల 7న ఉ దయం 5:15 గంటలకు స్నేహ ఇంటి నుంచి క్యాబ్‌లో బయల్దేరింది. 8:45 గంటల సమయంలో కుటుంబ సభ్యులు స్నేహను సంప్రదించగా ఫోన్ స్విచ్ఛాఫ్ అని వచ్చింది. దీంతో వారు స్నేహ స్నేహితురాలు పిటునియాకు ఫోన్ చేయగా.. తన వద్దకు రాలేదని చెప్పింది. దీంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు వెంటనే పోలీసులను సంప్రదించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు స్నేహ కోసం తీవ్రంగా గాలించారు. ఈ క్రమంలో స్నేహ సిగ్నేచర్ బ్రిడ్జి వద్ద కనిపించినట్లు స్థానికులు తెలిపారు. వారు ఇచ్చిన సమాచారం ప్రకారం.. పోలీసులు ఎన్డీఆర్ఎఫ్ సాయంతో యమునా నదిలో విద్యార్థిని కోసం గాలించారు. ఈ క్రమంలో అదృశ్యమైన ఆరు రోజుల తర్వాత ఆదివారం సాయంత్రం సిగ్నేచర్ బ్రిడ్జికి పది కిలోమీటర్ల దూరంలోని గీతా కాలనీ ఫ్లైఓవర్ సమీపంలో స్నేహ మృతదేహాన్ని గుర్తించారు. స్నేహ కొంతకాలంగా మానసిక ఒత్తిడిలో ఉ న్నట్టు ఆమె స్నేహితులు తెలిపారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: **BAISA DEVADAS.** RNI No.52865/93.
E-mail :netinijam93@gmail.com.